మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | గురువారం | 23.04.2026 | సంపుటి : 01 | సంచిక : 107 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 23.04.2026 | Volume : 01 | Issue : 107 | Pages : 12 | Cost : 2/- |

## దావోస్, గ్లోబల్ సమ్మిట్
# పెట్టుబడులపై ఆరా

- ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలకు భూ కేటాయింపులు
- ప్రముఖ కంపెనీలకు తొలి వెడతలో భూములు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన



**హైదరాబాద్,ఏప్రిల్ 22 :** ఎంఓయూలు కుదుర్చుకున్న కంపెనీలకు వివిధ ప్రాంతాల్లో కేటాయించాల్సిన భూములకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.కంపెనీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలకు సంబంధించి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. పెట్టుబడులకు సంబంధించి దావోస్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పలు కంపెనీలతో జరిగిన ఎంఓయూ లు, పురోగతిపై సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి చర్చించారు.వివిధ రంగాలలో మిగతా2లో...

## ప్రధాని మోడీపై
# అనుచిత వ్యాఖ్యలు

- వివరణ కోరిన కేంద్ర ఎన్నికల సంఘం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 22 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి 'టెర్రరిస్టు' అంటూ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలను ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణించింది. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఖర్గేకు నోటీసు పంపింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా ఉన్నందున ఆయనపై చర్య తీసుకోవాలని, మిగతా2లో...

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు
# చెంపపెట్టు



- పీసీ ఘోష్ కమిషన్ కాదు.. ముమ్మాటికీ పీసీసీ నివేదిక
- రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పనిచేయండి
- హైకోర్టు తీర్పుపై మీడియాతో కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్ 22 :** కూలింది.. కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం మిగతా2లో...

# కాళేశ్వరం కథ ముగియలేదు

- సిబిఐ విచారణకు తీర్పు అడ్డంకి కాదు
- బిఆర్ఎస్ నేతల సంబరాలు ఎందుకో..?
- మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ఏప్రిల్ 22 :** కాళేశ్వరంపై తెలంగాణ హైకోర్టు క్లీన్ చిట్ ఇవ్వలేదని.. బీఆర్ఎస్ నేతలు ఎందుకు సంబరాలు చేసుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదన్నారు. హైకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేశాక భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. పలువురికి నోటీసులు ఇవ్వలేదని మాత్రమే హైకోర్టు చెప్పిందని వివరించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను హైకోర్టు తప్పుబట్టలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ కమిషన్ విచారణ చేసి ఇచ్చిన నివేదికను కూడా హైకోర్టు మిగతా2లో...



## నేడు రెండు రాష్ట్రాల్లో
# పోలింగ్

- 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు
- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం
- బెంగాల్లో 152 స్థానాలకు తొలి విడత పోలింగ్ ఏర్పాట్లు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 22 :** తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. అలాగే బెంగాల్లో తొలిదశ పోలింగ్ జరుగనుంది. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం పటిష్ట ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది సరంజామాతో తమకు అప్పగించిన కేంద్రాలకు చేరుకున్నారు. తమిళనాట మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో గురువారం పోలింగ్ జరగనుంది. అధికారిక గణాంకాల ప్రకారం 5.73 కోట్ల మిగతా2లో...

## కేసీఆర్, హరీశ్‌రావులకు
# ఊరట

- ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలొద్దు
- సీబీఐ దర్యాప్తు కూడా చేయొద్దు
- కాళేశ్వరంపై హైకోర్టు కీలక తీర్పు



**హైదరాబాద్,ఏప్రిల్ 22 :** కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంపై సుప్రీంకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ నివేదిక చెల్లదని హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావుపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని తేల్చి చెప్పింది. అలాగే ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్కే జోషి వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాజ్యాలను కలిపి ఉమ్మడిగా తీర్పు వెలువరించింది. పిటిషనర్లపై కమిషన్ నివేదిక ఆధారంగా మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో
# అకాల వర్ష బీభత్సం

- ములుగు, నంద్యాల జిల్లాల్లో భారీ వర్షం



**హైదరాబాద్,ఏప్రిల్ 22 :** తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు , వడగళ్ల వాన తీవ్ర బీభత్సాన్ని సృష్టించాయి. ముఖ్యంగా తెలంగాణలోని ములుగు, ఏపీలోని నంద్యాల జిల్లాలో కురిసిన వానకు సామాన్య ప్రజలతో పాటు రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఈదురు గాలులతో మిగతా2లో...

## రెండు రాష్ట్రాల్లో భారీగా
## నగదు, మద్యం, నగలు పట్టివేత

- దాదాపు వేయికోట్ల విలువ వుంటుందని ఇసి వెల్లడి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 22 :** ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ధనం, మద్యం, ఉచితాలతో ఓటర్లను ప్రలోభపెడుతుండటం సర్వసాధారణంగా మారింది. ఇలాంటి ప్రలోభాలపై ఈసీ డేగకన్ను వేస్తుంటుంది. తాజాగా తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉద్దేశించిన రూ.1,000 కోట్లకు పైగా విలువచేసే నగదు, మద్యం, డ్రగ్స్, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మిగతా2లో...




## ఆరుగురు ఐపిఎస్‌లకు
# డిజి హోదా

**హైదరాబాద్,22:** తెలంగాణలో పని చేస్తున్న ఆరుగురు సీనియర్ ఐపీ ఎస్ అధికారులకు డీజీ హోదా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధా న కార్యదర్శి రామకృష్ణరావు ఒక ప్రకటనను విడుదల చేశారు. 1995 ఐపీ ఎస్ బ్యాచ్‌కు చెంది న మహేశ్ భగవత్, స్వాతి లక్రా, వీవీ శ్రీనివాసరావు,1996 బ్యాచ్ కు చెందిన చారుసిన్హా, అనిల్‌కు మార్, సజ్జనార్‌కు డైరెక్టర్ జనరల్ పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 'ఓటుకు నోటు'ను క్రిమినల్ కేసుగా
# పరిగణించొద్దు

- సుప్రీంను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఎన్నికల చట్టాల ప్రకారం విచారించాలని విన్నపం
- తదుపరి విచారణ 2 వారాలకు వాయిదా



**హైదరాబాద్,ఏప్రిల్ 22 :** ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకున్నది. ఈ కేసును క్రిమినల్ కేసుగా పరిగణించవద్దని ప్రధాన నిందితుడైన సీఎం రేవంత్‌రెడ్డి తరఫు న్యాయవాదులు మంగళవారం సుప్రీంకోర్టును కోరారు. ఓటుకు నోటు కేసును అవినీతి నిరోధక చట్టం కింద కాకుండా ఎన్నికల చట్టాల కింద విచారించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో రేవంత్‌రెడ్డి పిటిషన్‌తోపాటు ఇదే కేసులో తన పేరును తొలగించాలని కోరుతూ మరో నిందితుడు సండ్ర వెంకటవీరయ్య దాఖలు చేసిన పిటిషన్‌పై రెండు వారాల తర్వాత విచారణ మిగతా2లో...

# ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

- డిపోలకే పరిమితం అయిన బస్సులు
- డిపోల ముందు ధర్నాలతో కార్మికుల నిరసన
- నగరంలో అద్దె బస్సులను ఫ్రగీ తిప్పిన ప్రభుత్వం
- చాన్నాళ్లకు ఆటోలు, క్యాబ్‌లకు పెరిగిన గిరాకీ
- కరీంనగర్‌లో లారీని ఢీకొట్టిన అద్దె బస్సు
- నగరంలో మెట్రో సర్వీసులను పొడగించిన సర్కార్
- కార్మికుల సమస్యలపై సానుకూలంగా ఉన్నాట్లు ఎండి వెల్లడి



**హైదరాబాద్,22 :** చాలాలకాలం తరవాత ఆర్టీసీ బస్సులు సేదదీరుతున్నాయి. సమ్మె కారణంగా అన్ని బస్సులు ఆయా డిపోలకే పరిమితం అయ్యాయి. తెలంగాణ వ్యాప్తంగా మిగతా2లో...

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కార్ రాజకీయ కుట్రలు పక్కన పెట్టి రైతన్నల కోసం పని చేయాలని హితవు పలికారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, ముమ్మాటికీ పీసీసీ నివేదిక అని మేము ముందు నుంచి చెబుతుంది ఇవాళ అక్షరాల నిజమని తేలిపోయిందన్నారు.. కేసీఆర్‌పై దుష్ప్రచారం చేసిన వారి చెంప చెళ్లుమనించే విధంగా హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇవాళ గెలిచింది.. తెలంగాణ ప్రజలు, రైతులు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చేసిన ఇంజినీర్లు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసింది. ఇవాళ తెలంగాణలో పారుతున్న ప్రతినీటి బొట్టు కేసీఆర్ కృషే. భూమిపై గోదావరి పారినన్ని రోజులూ కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరిపివేయలేరు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, పీసీసీ నివేదిక అని నేను అప్పుడే చెప్పాను. హైకోర్టు తీర్పుతో అందరికీ ఇవాళ జ్ఞానోదయం కలిగి ఉంటుంది. కాళేశ్వరం కచ్చితంగా తెలంగాణకు వరప్రదాయని. రూ.94వేల కోట్లు ఖర్చు అయితే.. రూ.లక్ష కోట్లు అని దుష్ప్రచారం చేశారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజీ కాదు.. మూడు బ్యారేజీలు. మేడిగడ్డపై చేసిన ఖర్చు రూ.3,800 కోట్లు మాత్రమే. కాంగ్రెస్ కుట్రల వల్లే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని మరోసారి చెబుతున్నా. రాష్ట్రంలో చెక్‌డ్యామ్‌లను బాంబులు పెట్టి పేలుస్తున్నారు. ఈ విషయంలో కేంద్రం ఏం చేస్తోంది? మేడిగడ్డలో ఏం జరిగిందో విశ్రాంత జడ్జితో మళ్లీ విచారణ జరిపించాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టు తీర్పు ఒక గట్టి 'చెంపపెట్టు' అని కేటీఆర్ అభివర్ణించారు. భారత రాజ్యాంగానికి, చట్టాలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా దేశంలోని గౌరవ న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో మరోసారి రుజువైందని కేటీఆర్ పేర్కొన్నారు. రెండున్నరేళ్లుగా కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ముక్కు నేలకు రాసి, రాష్ట్రంలోని అన్నదాతలకు క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే మేడిగడ్డ బ్యారేజీలో స్వల్పంగా దెబ్బతిన్న రెండు పిల్లర్లను రిపేర్ చేసి, రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల సాగునీటి కష్టాలు తీర్చాలని సూచించారు. రాజకీయ క్రీడ కంటే రైతుల ప్రయోజనాలే ముఖ్యమని కేటీఆర్ హితవు పలికారు.గోదావరి జలాలను పక్కరాష్ట్రానికి దోచిపెట్టి, తెలంగాణలో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే కుతంత్రాలను ఇంకా కొనసాగించాలని చూస్తే రేవంత్ సర్కారుకు రైతుల చేతిలోవాతలు తప్పవని కేటీఆర్ హెచ్చరించారు. ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్న ప్రభుత్వ వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగంగా క్షమాపణ చెప్పాల్సిందిగా ఆదేశించాలని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈసీకి బుధవారం ఉదయం ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఖర్గే వివరణ కోరుతూ ఎన్నికల కమిషన్ నోటీసు ఇచ్చింది. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని బీజేపీ ప్రతినిధుల బృందంలోని నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈసీకి ఫిర్యాదు చేశారు. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడంతో పాటు భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 175 కింద నేరమవుతుందని, పరువునష్టం కేసు వేసేందుకు అవసరమైన ప్రాథమిక సాక్ష్యంగా ఆయన వ్యాఖ్యలు నిలుస్తాయని ఈసీ దృష్టికి తెచ్చారు. అన్నాడీఎంకే, బీజేపీ పొత్తుపై ఖర్గే తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ, ఆ పార్టీ మోదీతో ఎలా చేతులు కలిపిందని ప్రశ్నించారు. ఆయనకు సమానత్వం, న్యాయంపై నమ్మకం లేవన్నారు. అలాంటి వాళ్లతో అన్నాడీఎంకే కలవడమంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని విమర్శించారు. ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించడంతో ఆయన తిరిగి వివరణ ఇచ్చారు. మోదీని తాను ఎప్పుడూ ఉగ్రవాది అని అనలేదని, ప్రజలు, రాజకీయ పార్టీలను ఆయన భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పడమే తన ఉద్దేశమని వివరణ ఇచ్చారు. మీడియాతో కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఈసీఐని బీజేపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కలిసినట్టు చెప్పారు. ఎంతో బాధ, ఆగ్రహంతో తాము ఇక్కడకు వచ్చామన్నారు. ప్రధానమంత్రి మోదీని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అవమానించిన తీరే ఇందుకు కారణమని అన్నారు. ప్రధానమంత్రిని ఉగ్రవాదిగా పేర్కొనడం యావద్దేశాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. దీనికి ముందు, ఖర్గే వ్యాఖ్యల వివాదంపై ఎన్నికల కమిషన్‌కు బీజేపీ ఒక లేఖ రాసింది. ఖర్గే వ్యాఖ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం కిందకు వస్తుందని పేర్కొంది.

## నేడు రెండు రాష్ట్రాల్లో పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. 4,023 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని తేల్చుకోనున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విడతలో పోలింగ్ జరుగుతుండటంతో.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. మొత్తం 1.40 లక్షల మంది పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారు. ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ఇప్పటికే తరలించారు. సమస్యాత్మక, అత్యంత సమాస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు భద్రత కల్పించారు. మరోసారి అధికారంలోకి రావాలని డీఎంకే నేతృత్వంలోని లౌకికవాద ప్రగతిశీల కూటమి (ఎస్‌పీఏ), ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించు కోవాలని ప్రతిపక్ష ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ముమ్మర ప్రయత్నాలు చేశాయి. ఓటర్లను ఆకట్టుకునేలా పథకాలు ప్రకటించాయి. కొత్తగా సినీన టుడు విజయ్ టివికె పార్టీ కూడా అదృష్టాన్ని పరీక్షిం చుకోబోతోంది. దక్షిణాసియాలోనే తమిళనాడు రాష్ట్రాన్ని ఓ ఆదర్శ రాష్ట్రంగా తీర్చుదిద్దుతాని ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ హామీ ఇవ్వగా.. తొలిసారి ఓటు వేస్తున్న ఓటర్లు ఓ తప్పుడు వ్యక్తిని ఎంచుకోవద్దని ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి విజ్ఞప్తి చేశారు. తాజా ఎన్నికల్లో ప్రముఖ సినీనటుడు విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ ఎలాంటి పొత్తులు లేకుండా బరిలో నిలిచింది. అన్ని స్థానాల నుంచీ అభ్యర్థులను నిలబెట్టిన ఈ పార్టీ.. తాజా ఎన్నికల్లో కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఆ పార్టీ అధినేత విజయ్ పెరంబూర్, తిరుచురాపల్లి తూర్పు నియోజక వర్గాల నుంచి పోటీలో నిలిచారు. పశ్చిమబెంగాల్‌లో తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు గానూ తొలి విడతగా.. 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. అత్యంత సమస్యాత్మకమైన 8వేల పోలింగ్ కేంద్రాలను గుర్తించి.. ప్రత్యేకమైన భద్రత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరగనున్న నియోజకవర్గాల పరిధిలో కేంద్ర బలగాలను మోహరించారు. అధికారిక సమాచారం ప్రకారం.. తొలి విడతలో సుమారు 3.60 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.84 కోట్లు మంది పురుషులు, 1.75 కోట్లు మంది మహిళలు, 465 మంది ఇతరులు ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఆ సమయానికి క్యూ లైన్లలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అనుమతించనున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కారణంగా రాష్ట్రంలో ఓట్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 6.77 కోట్లకు తగ్గింది. 2021 నాటి పరిస్థితులకు భిన్నంగా ఈసారి తృణమూల్, భాజపాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నా యి. విజయంపై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేసినప్పటికీ.. విజయం నల్లేరు మీద నడకలా కనిపించడం లేదు.

## కేసీఆర్, హరీశ్‌రావులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

సీబీఐ దర్యాప్తుతో పాటు ఇతర చర్యలేవీ తీసుకోరాదని స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చట్టబద్ధంగానే ఉన్నప్పటికీ, ఆ కమిషన్ విచారణ తీరు చట్టబద్ధంగా లేదని తేల్చింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళ్తే...పిటిషనర్లు కేసీఆర్, హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్‌కే జోషిలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గత ఏడాది జులై 31న ఇచ్చిన నివేదిక ఆధారంగా కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) దర్యాప్తు చేయరాదని హైకోర్టు గతేడాది సెప్టెంబర్ 2న మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. బుధవారం వెలువడిన తీర్పు ప్రకారం మధ్యంతర ఉత్తర్వులు తుది ఉత్తర్వుల య్యాయి. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు గురైందని చెప్పి ప్రభుత్వం జస్టిస్ ఘోష్ కమిషన్‌తో విచారణకు ఆదేశించడం చట్టబద్ధమేనని స్పష్టం చేసింది. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వానికి విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ఉందని వెల్లడించింది.ఈ క్రమంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిజనిర్ధారణ మాత్రమే చేయాలనీ, ఎవరు తప్పు చేశారో చెబుతూ వాళ్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనే ధోరణిలో నివేదిక ఇవ్వడాన్ని ఆక్షేపించింది. కమిషన్ విచారణ సమయంలో సాక్షులు ఇచ్చిన సమాచారాన్ని, ఆధారాలను పరిశీలించాక ఎవరిపైన అయినా అభియోగాలు ఉన్నాయని భావిస్తే.. సదరు సాక్షికి ఆ వివరాలు, అభియోగాలు తెలియజేసి వివరణ తీసుకోవాలన్న కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్‌లోని సెక్షన్ 8(బి), 8(సి) సెక్షన్ల నిబంధనలను అమలు చేయలేదని తప్పుపట్టింది.కమిషన్ ఈ ఏడాది జులై 31న ఇచ్చిన రిపోర్టుతో సంబంధం లేకుండా సీబీఐ దర్యాప్తునకు ఆదేశిస్తున్నామని ప్రభుత్వం చెబుతూనే రిపోర్టులోని అంశాలను సీబీఐ దర్యాప్తు కోరుతూ వెలువరించిన నోటిఫికేషన్‌లో ప్రస్తావించడాన్ని తప్పుపట్టింది. తీర్పు ప్రతి ఇప్పటి వరకు అందుబాటులోకి రాలేదు. బెంచ్‌పై చీఫ్ జస్టిస్ మూడు వ్యాఖ్యల తీర్పు సారాంశాన్ని వెలువరించారు. పిటిషన్లను పాక్షికంగా అనుమతిస్తున్నట్టు ప్రకటించారు.

**కాళేశ్వరంపై హైకోర్టు ఎవరికి క్లీన్ చిట్ ఇవ్వలేదు సీబీఐ విచారణకు కోర్టు తీర్పు అడ్డంకి కాదు : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి** కాళేశ్వరంపై హైకోర్టు ఎవరికి క్లీన్ చిట్ ఇవ్వలేదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. "జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కొట్టేయాలని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. కానీ జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటును కోర్టు తప్పుబట్టలేదు. కమిషన్ నియామకాన్ని పూర్తిగా సమర్థించింది. జ్యుడీషియల్ కమిషన్ విచారణ నివేదికలో కొందరు బాధ్యులపై చేసిన నిర్ధారణలపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. బుధవారం వెలువడిన హైకోర్టు తీర్పు సీబీఐ విచారణకు అడ్డంకి కాదు" అని ఉత్తమ్ పేర్కొన్నారు. హైకోర్టు పూర్తి తీర్పును పరిశీలించిన తరువాత తదుపరి చర్యలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.



## కాళేశ్వరం కథ ముగియలేదు

(మొదటి పేజీ తరువాయి)

తప్పుపట్టలేదన్నారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన ప్రాజెక్ట్ కూలిపోయిందని.. లక్ష కోట్లు వృథా చేశారని టీపీసీసీ చీఫ్ మండి పడ్డారు. కమిషన్ల కక్కుర్తి వల్లే కాళేశ్వరం కూలిందని ఆరోపించారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని, ఏటీఎంలా మారిందని అమిత్ షా, నడ్డా చేసిన వ్యాఖ్యలు వాస్తవం కాదా కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హైకోర్టు చెప్పిన కొన్ని అంశాలను చూసి సంబరాలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్‌పై మహేశ్ గౌడ్ మండిపడ్డారు. పీసీ గోష్ రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న ఎన్‌డీఎస్‌ఏ కూడా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. కాళేశ్వరంలో నిర్మాణ లోపాలు ఉన్నాయని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. హైకోర్టు ఎక్కడా కూడా బీఆర్ఎస్ అవినీతికి పాల్పడలేదని చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్ట్ వారి హయాంలోనే కూలిందన్నారు. ఆలస్యమైనా దోషులు జైలుకు వెళ్లక తప్పదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## రెండు రాష్ట్రాల్లో భారీగా నగదు, మద్యం, నగలు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమబెంగాల్‌లో రూ.472.89 కోట్లు, తమిళనాడులో రూ.599 కోట్లు విలువచేసే నగదు, మద్యం, ఆభరణాలు, డ్రగ్స్, ఉచితాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ వెల్లడించింది. ఇందులో రూ.127.67 కోట్ల నగదు, రూ.106.3 కోట్ల విలువైన మద్యం, రూ.184.83 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, రూ.215.19 కోట్ల విలువైన బంగారు ఆభరణాలు, రూ.437.97 కోట్ల విలువైన ఇతర ఉచితాలు ఉన్నట్టు ఈసీ తెలిపింది. తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈనెల 23న జరుగనుంది. తమిళనాడులో ఒక విడతలో పోలింగ్ జరుగనుండగా, బెంగాల్‌లో రెండు విడతలుగా జరుగునుంది. అక్కడ రెండో విడత పోలింగ్ ఈనెల 29న ఉంటుంది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో పాటు ఇప్పటికే పోలింగ్ పూర్తయిన అస్సాం, కేరళ, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు మే 4న ప్రకటిస్తారు.

## 'ఓటుకు నోటు'ను క్రిమినల్ కేసుగా పరిగణించొద్దు

(మొదటి పేజీ తరువాయి)

జరుపనున్నట్టు జస్టిస్ జేకే మహేశ్వరి నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం ప్రకటించింది. మహారాష్ట్ర నుంచి వచ్చిన ఇదేవిధమైన మరో కేసుపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించాల్సి ఉన్నదని, ఆ తీర్పు వచ్చాక అందులోని వివరాలను పరిశీలించి 'ఓటుకు నోటు' కేసును విచారిస్తామని తెలిపింది.

## తెలుగు రాష్ట్రాల్లో అకాల వర్ష బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

కూడిన వడగళ్ల వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో భారీగా వడగళ్ల వాన కురిసింది. గాలుల ధాటికి పలు గ్రామాల్లో ఇళ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి. ప్రజలు భయంభ్రాంతులకు గురయ్యారు. ఏటూరునాగారం - కమలాపూర్ మార్గంలో భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చేతికి వచ్చే దశలో ఉన్న మిర్చి, వరి పంటలు వడగళ్ల వానకు దెబ్బతినడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. నంద్యాల జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. గాలివాన ధాటికి వందల ఎకరాల్లో అరటి తోటలు నేలకొరిగాయి. కోతకు సిద్ధంగా ఉన్న పంట నేలపాలు కావడంతో రైతులు భారీగా నష్టపోయారు. రుద్రవరం మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆకస్మిక వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నేలకూలిన విద్యుత్ తీగలు, స్తంభాలతో అత్యంత జాగ్రత్తగా ఉండాలని.. వాటిని తాకవద్దని అధికారులు సూచించారు. పంట నష్టపోయిన రైతులు తమ వివరాలను సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలిపాలని, ప్రభుత్వం నుంచి అందే సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. రాబోయే కొన్ని గంటల్లో మళ్లీ వర్ష సూచన ఉన్నందున సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులు సూచించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

## ఆర్టీసీ సమ్మెతో బస్సులకు రెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో బస్ డిపోల్లో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. డిపోల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సమ్మెతో రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కార్మికుల సమ్మెతో పెద్దపల్లిలో 150 బస్సులు డిపోనకే పరిమితమయ్యాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు ఆందోళన చేపట్టారు. మహబూబ్‌నగర్‌లో 112 బస్సులు డిపోనకే పరిమితం కాగా.. ప్రయాణికుల కోసం 16 విద్యుత్ బస్సులను అధికారులు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆర్టీసీ అద్దె బస్సులను నడుపుతోంది. కండక్టర్ లేకుండా వీటిని తిప్పు తోంది. మరోవైపు బస్సులు లేక పలు చోట్ల ప్రైవేట్ వాహనాలను ప్రయాణికులు ఆశ్రయిస్తున్నారు. అన్ని జిల్లాల వ్యాప్తంగా అర్ధరాత్రి నుంచే బస్సులను డిపోలకు పరిమితం చేశారు. రహదారులపై బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి బస్సులన్నీ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ వంటి మహానగరంలో దాదాపు రోజుకు 25 లక్షల మంది ప్రజా రవాణాను వినియో గిస్తున్నారు. ఇదే అదనుగా వారు అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నారు.కరీంనగర్‌లో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రైవేటు డ్రైవర్‌తో నడిపిస్తున్న అద్దె బస్సు లారీని ఢీకొట్టింది. కరీంనగర్‌లోకి కోతిరాంపూర్ బైపాస్ వద్ద బస్సు అదుపు తప్పడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా బస్సులు నడపాలని సంబంధిత ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దావోస్, గ్లోబల్ సమ్మిట్ పెట్టుబడులపై ఆరా

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడులకు సంబంధించి ఇప్పటి వరకు గ్రౌండ్ అయిన కంపెనీలు, పెండింగ్ వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఫ్యూచర్ సిటీతో పాటు వివిధ ప్రాంతాల్లో సంస్థలకు ప్రాధాన్యతల వారీగా కేటాయించాల్సిన భూ వివరాలను సీఎంకు తెలిపారు. డేటా సెంటర్లకు అవసరమైన నీటిని ఎస్టీపీల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలను మూడు కేటగిరీలుగా విభజించాలని సిఎం అన్నారు. పేరున్న బ్రాండ్ సంస్థలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. వీలైనంత త్వరగా ఎంఓయూలు కుదుర్చుకున్న సంస్థలు తమ కార్యకలాపాలు మొదలు పెట్టేలా చూడాలని, ఇందుకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించాలన్నారు.

## నల్లగొండ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### కారును వేగంగా ఢీకొన్న కారు: ముగ్గురు దుర్మరణం




**నల్గొండ,ఏప్రిల్ 22 :** నల్లగొండజిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు.. బైకును ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. శాకాజిపురానికి చెందిన బాల్‌రెడ్డి, అలివేలు, పాల్వాయి గ్రామానికి చెందిన మంజుల, వెంకటమ్మ నల్గొండలో జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లారు. కార్యక్రమం ముగిసిన తర్వాత కారులో తిరుగు ప్రయాణం అయ్యారు. వద్దిరెడ్డిగూడెం సమీపంలో అతి వేగం కారణంగా కారు ప్రమాదానికి గురైంది. ఓ బైకును ఢీకొట్టి కారు అదుపుతప్పింది. ఆ వెంటనే ఓ చెట్టుకు ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న కనగల్‌కు చెందిన మధుబాబు, ధనుంజయ అక్కడికక్కడే చనిపోయారు. కారులో ఉన్న బాల్‌రెడ్డి కూడా సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. కారులో ఉన్న మరో ముగ్గురికి గాయాలు అయ్యాయి. స్థానికులు ప్రమాదం గురించిన సమాచారాన్ని పోలీసులకు అందించారు. పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు..

**ప్రజావాణి ఏప్రిల్ :22 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక, న్యాయ విరుద్ధం..
రైతాంగ సంక్షేమం, వ్యవసాయ ప్రగతి పట్ల
కేసీఆర్ కున్న చిత్తశుద్ధికి తీర్పు నిదర్శనం..
రేవంత్ రెడ్డి కుట్రలకు చెక్ పెట్టిన న్యాయస్థానం..
తీర్పును యావత్ తెలంగాణ సమాజం హర్షిస్తున్నది.. స్వాగతిస్తున్నది.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో అవకతవకలు జరిగినాయనేది పాలన చేతగాక ప్రజల దృష్టి మళ్లించేందుకు రాజకీయ ప్రేరేపిత అభియోగాలని రుజువైంది.

కేసీఆర్ గారి మీద కమిషన్ పేరుతో వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ ఎత్తుగడ హై కోర్టు ముందు తుస్సుమన్నది.

జస్టిస్ పి సి ఘోష్ కమిషన్, కేసీఆర్ కాళేశ్వరం విచారణ పేరుతో వ్యవహరించిన తీరు, ప్రాథమిక న్యాయ సూత్రాలకు, రాజ్యాంగపర హక్కులకు విరుద్ధమని గౌరవ న్యాయస్థానం స్పష్టం చేసింది. కమిషన్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవడం కుదరదు అని బల్లగుద్ది స్పష్టం చేసింది.హై కోర్టు వెలువరించిన తీర్పు తాత్పర్యం ఏమిటంటే.. సాక్షులుగా పిలిచిన ( కేసీఆర్ గారు తదితరులు) వారి మీద చర్యలు చేపట్టడం కుదరదు.చర్యలు తీసుకోవాలని అనుకుంటే వారికి ముందస్తు నోటీసులు ఇవ్వాలి. దాంతోపాటు వారి వాదనలుకూడా వినాలి.అటువంటివి ఏమీ లేకుండా సాక్షులుగా పిలిచిన వారిని విచారణ పేరుతో అగౌరవ పరుస్తూ, ఏకపక్షంగా ఉద్దేశాలు ఆపాదిస్తూ, తప్పు పడుతూ, తలకాయ తోక లేకుండా



వ్యవహరించడం తప్పు తప్పున్నర.చట్టం న్యాయ వ్యవస్థ పట్ల కనీస అవగాహన లేని కమిషన్ నివేదిక తప్పుల తడక.అటువంటి అసంబద్ధమైన పి సి ఘోష్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వమే కానీ కేంద్రమే కానీ, సి బి ఐ ఇంకెవరైనా కానీ ఎటువంటి చర్యలు తీసుకోవడానికి వీలులేదు. హై కోర్టు ధర్మాసనం తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ చెంపలు పగలగొట్టే తీర్పు.కేసీఆర్ ప్రభుత్వాన్ని రాజకీయ ప్రేరేపిత ఆరోపణల నేపథ్యంలో, ప్రభుత్వంపై మచ్చ వేయాలనే ఉద్దేశంతో కమిషన్‌ను ఉపయోగించిన విధానం ప్రాథమిక న్యాయ సూత్రాలకు విరుద్ధమని న్యాయస్థానం స్పష్టం చేసింది.కమిషన్ విచారణ ప్రక్రియ ఏకపక్షంగా సాగిందని, సంబంధిత వ్యక్తులకు ముందస్తు నోటీసులు ఇవ్వకపోవడం, వారి వాదనలు వినకపోవడం వంటి లోపాల వల్ల ఆ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవడం కుదరదని కోర్టు తేల్చిచెప్పింది.
రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇది గట్టి ఎదురుదెబ్బ.
కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతాంగానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రతిష్టాత్మక నిర్మాణం. ఈ ప్రాజెక్టును బద్నాం చేయాలనే ప్రయత్నాల మధ్య వచ్చిన ఈ తీర్పు కేసీఆర్ , హరీశ్ రావుల పై చేసిన ఆరోపణలు తప్పుడువి అనే తేల్చింది.
ఈ తీర్పును గౌరవిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం అనవసర రాజకీయ ఆరోపణలను విరమించుకోవాలి.ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే కాలేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరణ పనులు చేపట్టాలి.తెలంగాణ వ్యవసాయానికి సాగునీటిని అందించాలి రైతాంగం సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలి లేకుంటే రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారు.
ఎవరు ఎన్ని రకాలుగా విమర్శలు చేసినా మరణం చేయాలని చూసినా చివరికి ఎన్నటికైనా ధర్మం గెలుస్తుంది..సత్యమేవ జయతే
– సుమిత్రానంద్ తానోబ
బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు

# గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**ప్రజావాణి ఏప్రిల్: 22 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**రాజంపేట మండల్ లోని పొందుర్తి,తాలమడ్ల శివాయిపల్లి, పెద్దాయిపల్లి,మరియు అరేపల్లి గ్రామాల నుండి బిజెపి బీఆర్ఎస్ నుండి,కాంగ్రెస్ పార్టీలో చేరిన భారీ సంఖ్యలో యువత మరియు కార్యకర్తలు ( టి పి సి సి )) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలకు మరియు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారి పనితీరుకు ఆకర్షితులై, రాజంపేట మండలంలోని పలు గ్రామాల నుండి 40మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.గడ్డం చంద్రశేఖర్ రెడ్డి (టి పి సి సి )ప్రధాన కార్యదర్శి).పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన



నాయకులు.ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ,కార్యకర్తలే పార్టీకి బలమని, కొత్తగా చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తామని, రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని కొత్తగా చేరిన కార్యకర్తలు ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో, రాజశేఖర్,లింగం, శ్రీనివాస్, రాజు, రంగ కిషన్, సురేష్, వేణు, స్వామి, రాజు, ప్రవీణ్, భాస్కర్, యాదగిరి, సంజీవ్, సాయిలు, నరేష్, నవీన్ ప్రశాంత్, రమేష్, స్వామి, బ్రహ్మం గణేష్, రాజు, శెట్పల్లి లింగం, లక్ష్మి రాజు, ఉన్నారు.

# కుక్కల దాడిలో వలస బాలిక మృతి

- ఇటుక బట్టీల వద్ద భద్రతా లోపాలపై ఆగ్రహం.
- కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి.
- డా.మార్షల్ దుర్గం నగేష్.

**పెద్దపల్లి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 22:**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని ఇటుక బట్టీ వద్ద వలస కార్మికుల చిన్నారి దివ్య బేహారపై వీధి కుక్కలు దాడి చేసి మృతి చెందిన ఘటన కలకలం రేపింది.ఈ సంఘటనపై సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మార్షల్ దుర్గం నగేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒడిశా రాష్ట్రానికి చెందిన బాబుర్ బెహరా,సరస్వతి దంపతులు జీవనోపాధి కోసం ఇటుక బట్టీలో పనిచేస్తూ అక్కడే నివసిస్తున్నారు.వారి చిన్నారి నివాస ప్రాంతంలో ఆడుకుంటున్న సమయంలో కుక్కల దాడికి గురై మృతి చెందడం విషాదకరమని పేర్కొన్నారు.ఇది సహజ మరణం కాదని, యాజమాన్యాల నిర్లక్ష్యం, అధికారుల నిర్లిప్తత కారణంగా జరిగిన



ఘటనగా అభివర్ణించారు.వలస కార్మికుల నివాస ప్రాంతాల్లో కనీస భద్రతా చర్యలు లేకపోవడం,వీధి కుక్కల సమస్యను పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. ఇటుక బట్టీల వద్ద కార్మికులకు సురక్షిత వసతి,మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని,కానీ అవి అమలు కావడం లేదని విమర్శించారు.పిల్లల రక్షణకు తగిన చర్యలు లేకపోవడం వల్లేయి ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. మృతి చెందిన బాలిక కుటుంబానికి కనీసం రూ.50 లక్షల పరిహారం ప్రకటించాలని,ఇటుక బట్టీ యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని,వలస కూలీల నివాస ప్రాంతాల్లో తక్షణం భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని,వీధి కుక్కల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, నిర్లక్ష్యానికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డా. మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు అవసరమని హెచ్చరించారు.

# దోపిడీ వ్యవస్థ అంతానికి పోరామే మార్గం

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 22:**వెలిదండ గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో, పార్టీ ఆవిర్భావ దినం సందర్భంగా పార్టీ జెండాను గ్రామ కార్యదర్శి మేకల కనకారావు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, కనకారావులు మాట్లాడుతూ దున్నేవాడికే భూమి లక్ష్యంతో భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా, పీడిత ప్రజల పక్షాన దోపిడీ, పీడన, అసమానతలకు వ్యతిరేకంగా 1969లో ఆవిర్భవించింది సిపిఐ ఎంఎల్ పార్టీ అని తెలియజేశారు. రివిజనిష్టు, నయా రివిజనిష్టుల నుండి తెగ తెంపులు చేసుకొని బలమైన విప్లవోద్యమ పోరాటాలను నిర్వహించడం కోసం మార్క్సిస్టు మహోపాధ్యాయులు, రష్యా విప్లవ నేత కామ్రేడ్ లెనిన్ పుట్టినరోజు సందర్భంగా పురుడు పోసుకుందని గుర్తు చేశారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో అనేకమంది అమరుల వెలలేని త్యాగాలు



ఉన్నాయన్నారు.దేశంలో పాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి నిరోధకంగా మారాయని, కార్పొరేట్ శక్తులకు, బడా కంపెనీలకు బాసటగా మారాయని తెలియజేశారు. లౌకికత్వాన్ని పాతరేస్తూ కలిసి ఉండే ప్రజల మధ్య మత విద్వేషాలను రెచ్చగొట్టే కుట్రలకు తెరతీస్తూ పాలన సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టిందని మాటలతో కాలం వెళ్ళబుచుతుందని ఎద్దేవా చేశారు. ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలియజేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చనగాని సాంబయ్య, చింతమళ్ళ అంజయ్య, కామల్ల శ్రీను, పోటు శ్రీహరి, సిహెచ్ లక్ష్మయ్య, అరుణోదయ నాయకులు గండు నాగేష్, జిలకర ముత్తయ్య, కోటయ్య, బిక్షం, ఐ ఎఫ్ టి జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు

# మిట్టగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

- లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు

**మన ప్రజావాణి। పినపాక నియోజకవర్గం। ఏప్రిల్ 22:**అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామంలో బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు మీడియం లక్ష్మి కుటుంబానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న ఇళ్లు పేద కుటుంబాలకు భరోసానిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిమ్మ జాన్సీ, అమ్మగారిపల్లి సర్పంచ్ ఇర్ప కవిత, ఉప సర్పంచ్ శీలం సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్స్ గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, సోషల్ మీడియా ప్రతినిధి కోలా శశికాంత్, వార్డు సభ్యులు మడకం కాసులమ్మ, మేకల కళావతి, సజ్జ రమేష్, జమలముడి రామారావు, కొర్స నాగేశ్వరావు, జిమ్మ జంపయ్య, ఉసా అనిల్, లంకమల కొండలరావు తదితరులు పాల్గొన్నారు



# వచ్చే విద్యా సంవత్సరానికి ముందే హాస్టళ్లు, గురుకులాల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలి:

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి సుల్తానాబాద్, ఏప్రిల్ 22:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వెల్ఫేర్ వీక్ సందర్భంగా హాస్టళ్లు, గురుకులాల్లో చేపట్టిన మరమ్మత్తు పనులను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.బుధవారం ఫీల్డ్ సందర్శనలో భాగంగా సుల్తానాబాద్ ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన సందర్శించి, అక్కడి సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలో డోర్లు, కిటికీల మరమ్మత్తులకు సంబంధించిన అంచనాలను ఈ రోజు సాయంత్రం వరకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన బడ్జెట్ విడుదలకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని మరమ్మత్తు పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు.విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, కిచెన్ పరిసరాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని, ఆహారం నిల్వ విధానాన్ని పర్యవేక్షించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ పర్యటనలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమాచార్యతో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట.

- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు





**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 22:**కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ఽ షాదీ ముబారక్ చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్న నమ్మకాన్ని కల్పించడమే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు..అనంతరం బూర్గుల్ గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది..ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు శ్రీ ఏలే మల్లికార్జున్ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు





**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 22:**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని బిజ్జల్వాడి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులకి శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ..ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకం ప్రతి కుటుంబానికి స్థిర నివాసం కల్పిస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు..ప్రతీ పేదవాడికి ఇళ్లు ఇచ్చి వారి కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని పేర్కొన్నారు..

# రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం అవగాహన కార్యక్రమం



**ప్రజావాణి ఏప్రిల్ :22 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** దేవునిపల్లి .ఆర్ టి ఏ. ఆఫీస్ వద్దలిక్షేమంగా సురక్షితంగా గమ్యం చేరడం హెల్మెట్ ధరించడం రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కామారెడ్డి జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ .ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశాలతో రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం హెల్మెట్ ధరించాలని డ్రంక్ ఽ డ్రైవ్ చేయవద్దని విలువైన ప్రాణాలు కాపాడు కోవాలని కార్యక్రమం చేయనైనది అత్యవసర సమయంలో డైల్ 100 కు కాల్ చేయాలనీ పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్స్.రామంచ తిరుపతి.శేషరావు. ం.ప్రభాకర్.సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది.ఈకార్యక్రమంలో డ్రైవింగ్ లైసెన్స్ కొత్తగా పొందువారు మరియు పాత లైసెన్సు రేణివెల్ చేసుకొనే వారు పాల్గొన్నారు

# హిందూ సమ్మేళనానికి రావాలని ఎస్సైకి ఆహ్వానం

**బెజ్జంకి, ఏప్రిల్ 22(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో గురువారం జరగబోయే హిందూ సమ్మేళనానికి స్థానిక ఎస్సై బోయిని సౌజన్యను సమ్మేళన కమిటీ చైర్మన్ బొల్లం శ్రీధర్ కోరారు.ఈ సమ్మేళనానికి అవసరమైన ఏర్పాట్లు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. సమ్మేళన కార్యక్రమాన్ని శాంతియుతంగా, సక్రమంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తి సహాయ,సహకారాలు అందిస్తుందని ఎస్సై బోయిని సౌజన్య ఈ సందర్భంగా తెలిపారు.



## ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకత్వం

● సర్పంచ్ కేతవత్ టపాస్ బాలు





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఏప్రిల్ 22:**దామరచర్ల మండలం ఈ రోజు కేతావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలకు స్వయంగా వెళ్లి కార్మికులతో కలసి వారి సమస్యలను తెలుసుకున్న సర్పంచ్ కేతవత్ టపాస్ బాలు ప్రజల పట్ల తన సేవాభావాన్ని మరోసారి చాటిచెప్పారు.ఎండాకాలంలో పనులకు వెళ్లే కార్మికులకు నడవడానికి ఇబ్బంది కలిగితే ట్రాక్టర్ సౌకర్యం కల్పిస్తామని,మంచినీటి కొరత ఉన్న చోట తక్షణమే శుభ్రమైన మంచినీళ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా నాకు తెలియజేయండి... ప్రతి సమస్యకు పరిష్కారం చూపడం నా బాధ్యత" అని భరోసా ఇచ్చారు.గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా సేవ చేస్తానని తెలిపారు.ప్రజల కష్టం తెలుసుకుని పరిష్కారం దిశగా చేస్తానని కేతావత్ తండ సర్పంచ్ టపాసు బాలు అన్నారు

## ప్రతిభ రత్న అవార్డుకు డాక్టర్ బాలు ఎంపిక



**ప్రజావాణి ఏప్రిల్ :22 కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**రవీంద్రభారతిలో ఈ శుక్రవారం అవార్డు ప్రధానం రక్తదానంలో చేస్తున్న సేవలను గుర్తింపుగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ప్రతిభా రత్న టాలెంట్ అవార్డు 2026 కు ఎంపిక ఇవ్వడం జరిగింది.ఈ అవార్డును హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జాతీయ కమిటీ ఎంపిక చేయడం జరిగింది.ఈ అవార్డును శుక్రవారం రోజున హైదరాబాదులోని రవీంద్ర భారతిలో అందుకోవడం జరుగుతుంది.ఈ అవార్డుకు ఎంపిక చేసిన హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ,నేషనల్ ఇన్ చార్జ్ బీరెల్లి చంద్రశేఖర్ గుప్తా,ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీల శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 లో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 350కు పైగా రక్తదాన శిబిరాలను,26 వేల యూనిట్ల పైగా రక్తాన్ని,తల సేమియా బాధిత చిన్నారులకు ఆరు వేల యూనిట్లకు పైగా రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు.ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**చిలుకూరు ఏప్రిల్ 22(ప్రజావాణి):** చిలుకూరు మండలం ఆచార్యుల గూడెంలో వాసవి మాత కిరాణా అండ్ జనరల్ స్టోర్ వారి ఆధ్వర్యంలో దేవరశెట్టి సత్యనారాయణ సీతమ్మ,వంగూరి సూర్యనారాయణ ఆర్ఎంపి జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని సర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మీ బిక్షం చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ వేసవిలో దాహర్తిని తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఉపయోగపడతాయని దీనిని అందరూ వినియోగించుకోవాలని ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాదయాత్ర ప్రజలంతా పాల్గొనాలి విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రేపు 23-04-2026 సాయంత్రం 4గంటలకు పాదయాత్ర చేపట్టనున్నారు
- ఈ పాదయాత్రకు పార్టీలు రాజకీయ భేదాలు అతీతంగా ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట ఏప్రిల్ 22 (ప్రజావాణి)** హుజురాబాద్‌లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రేపు 23-04-2026 సాయంత్రం 4గంటలకు పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్రకు పార్టీలు రాజకీయ భేదాలు అతీతంగా ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారుడంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన పర్యావరణ కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉందని ముఖ్యంగా రైతులకు పెద్ద నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారుచెత్త నిల్వల వల్ల భూగర్భ జలాలు కలుషితం కావడంపంటలు నష్టపోవడం పశువులకు ఇబ్బంది ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారుఈ నేపథ్యంలో హుజురాబాద్ మండలంహుజురాబాద్ పట్టణం జమ్మికుంట మండలం జమ్మికుంట పట్టణం వీణవంక ఇల్లంతకుంట కమలాపూర్ మండలాలకు చెందిన ప్రజలు రైతులుయువత మహిళలు ప్రజాప్రతినిధులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని డంపింగ్ యార్డ్‌ను రద్దు చేయాలని ప్రభుత్వానికి గట్టిగా తెలియజేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోరారుప్రజల ఆరోగ్యం రైతుల భవిష్యత్తు పర్యావరణ పరిరక్షణ కోసం ఈ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఏప్రిల్ 24 నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు...

- జూన్ 12 నుంచి పాఠశాలలు పునర్ ప్రారంభం.
- యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్య నారాయణ.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 :**విద్యార్థులంతా సమ్మర్ హాలిడేస్ కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ లో ఒంటిపూట బడులు నడుస్తున్నాయి. అకడమిక్ కేలండర్ ప్రకారం..ఈ నెల 24 నుంచి వేసవి సెలవులను పాఠశాల విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది, ఈ సంవత్సరం మార్చి నెల మొదటి వారం నుంచే ఎండల తీవ్రత అధికంగా ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ముందుగానే ఈ వేసవి సెలవులను ప్రకటించింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. దీంతో విద్యార్థులకు ఏకంగా 48 రోజులపాటు సెలవులు లభించనున్నాయి. జూన్ 12 నుంచి స్కూళ్లు తిరిగి ప్రారంభం అవుతాయి. అంటే జూన్ 12 నుంచి 2026-2027 విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది. వేసవి సెలవులు ప్రకటించడంతో పిల్లల చదువుల కోసం పట్టణాల్లో ఉంటున్న వారు..సొంతూరి ప్రయాణానికి రెడీ అవుతున్నారు. ఎండల నేపథ్యంలో ముందుగానే సెలవులు ప్రకటించడం పట్ల విద్యార్థులు , తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యా సంవత్సరం చివరి రోజులోపు అన్ని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు భద్రత చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని , విద్యాశాఖ సూచించింది , మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయట తిరగకూడదని విద్యార్థులకు వివరించాలని తెలిపింది. వేసవి సెలవుల్లో పిల్లలు చెరువులు , కుంటల వద్దకు వెళ్లకుండా తల్లి దండ్రులు పిల్లలపై నిరంతర పర్య వేక్షణ ఉండేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి...

- సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ భాస్కరరావు.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్స్ పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం రోజు జిల్లా కలెక్టరెట్ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ , డి ఈ ఓ తో కలిసి బడిబాట సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గల కారణాలు తెలియచేయ వలసిందిగా ప్రధానోపాధ్యాయులను కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో బడి ఈడు పిల్లల వివరాలు సేకరించి , ప్రైవేట్ బడికి వెళ్ళే విద్యార్థులు , ప్రభుత్వ బడికి వెళ్ళే విద్యార్థులు , డ్రాప్ అవుట్లు తదితర వివరాలు సేకరించి సరైన ప్రణాళిక ప్రకారం నమోదు పెంచాలని కోరారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థుల వివరాలు కూడా సేకరించి , ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వం అందించే పథకాలను ఉపయోగించుకునే వారి పిల్లలను ప్రభుత్వ బడికి పంపాలని సర్పంచులను కోరడం జరుగింది , మీరు కూడా ప్రజా ప్రతినిదుల సహకారం తీసుకోవాలని అన్నారు. పోటీ పరీక్షలను ఎదుర్కొని , ఉపాధ్యాయు లుగా ఎంపికైన మీరు ప్రతిభ కనబరిచి, తల్లిదండ్రులను మెప్పించి , నమోదు పెంచాలని కోరారు , నమోదు పెరిగితే సంఖ్య ప్రకారం ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం జరుగుతుందని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలలో చేర్పిస్తే కలిగే ప్రయోజనాలను ఉపాధ్యాయులు వివరించాలని అన్నారు. బడి ఈడు పిల్లలు కలిగి ఉన్న ఉపాధ్యాయులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలలో చేర్పిస్తే తల్లి దండ్రులకు విశ్వాసం కలిగి , ప్రభుత్వ పాఠశాలలలో చేర్పిస్తారని అన్నారు. గత విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగిన పాఠశాలల వివరాలు తెలియజేసి , వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. 20 కన్నా తక్కువ విద్యార్థులు ఉన్న ప్రాథమిక , 50 కన్నా తక్కువ విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలల వారీగా సమీక్ష నిర్వహించి , నమోదు పెంచడానికి పలు సూచనలు చేశారు. ఆంగ్ల మాధ్యమంలో పాఠశాలలు నడుపుతున్నాం కాబట్టి , ఉపాధ్యాయులు ఆంగ్ల భాషలో ప్రావీణ్యం పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖధికారి కె. సత్య నారాయణ , మండల విద్యాధికారులు , ప్రధానోపాధ్యాయులు , సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'ప్రపంచ ధరిత్రీ" దినోత్సవ వేడుకలు

**రాయికల్ :ఏప్రిల్ 22 (ప్రజావాణి):**రాయికల్ మండలంలోని అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రపంచ ధరిత్రీ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, భూతాపం తగ్గించడం, మరియు ప్లాస్టిక్ రహిత సమాజంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ..పెరుగుతున్న కాలుష్యం వల్ల భూమి మనుగడ ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.రాబోయే తరాలకు సురక్షితమైన భూమిని అందించాలంటే ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.జీవశాస్త్ర ఉపాధ్యాయులు బొమ్మకంటి రవికుమార్ గారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల వస్తున్న మార్పులను వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టాలని,ప్రకృతి వనరులను పొదుపుగా వాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. "మన భూమి - మన భవిష్యత్తు" అనే నినాదంతో పర్యావరణాన్ని






కాపాడుకుంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మొక్కలను నాటారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ధరిత్రీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, వసంతరావు,రాజేందర్, రాజశేఖర్, జీవన్ రెడ్డి, మల్లారెడ్డి,రజిత,రతిలాల్, ఆనంద్ గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలోని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఖమ్మం నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం నగరంలోని చర్చికాంపౌండ్, ప్రకాష్ నగర్ ఓవర్ బ్రిడ్జ్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జ్‌ల ప్రస్తుత పరిస్థితి, మరమ్మత్తుల అవసరం, ట్రాఫిక్ సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జ్‌పై ప్రయాణించే వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బ్రిడ్జ్ మధ్యభాగంలో రబ్బరు స్ట్రిప్స్ ఏర్పాటు చేసి వాహనాల ప్రయాణాన్ని సాఫీగా మార్చాలని సూచించారు. అలాగే, బ్రిడ్జ్‌పై ఉన్న గుంతలు, పగుళ్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని





భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, బ్రిడ్జ్ మీద ఉన్న పూల కుండలలో మొక్కలు సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు, ప్రమాదాల సూచనలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.నగర అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న అన్ని పనులు నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను దశలవారీగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్...

- రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం పెద్ద తండా , పల్లె పహాడ్ , మాదాపూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య బుధవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజకు సరైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు. ధాన్యం తేమ శాతం , తూకం విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.రైతులు మధ్యవర్తుల పై ఆధార పడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని , వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు , అధికారులు , రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...!

**● రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఖమ్మం నగరం 1వ, 59వ, 60వ డివిజన్‌లకు చెందిన (27) మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ .ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల గడప వద్దకే పథకాలను చేరవేస్తున్నామని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో ప్రారంభించిన మంచి పథకాలను నిలిపివేయకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు. అదనంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల రూపాయలు రుణమాఫీ, రైతులకు ప్రతి ఎకరానికి ప్రతి పంటకు 6 వేల రైతు భరోసా, సన్న బియ్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయలు బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు విద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆపద సమయంలో పేదలకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని, పేద పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు 20 నుంచి 25 ఎకరాల్లో 2500 మంది విద్యార్థులు చదివే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు చెప్పారు.ప్రస్తుతం ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తున్నాయని, ఈ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని ఆపిందో చెప్పాలని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేసిందని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే సుమారు 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. త్వరలో రెండో దశ ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందజేస్తామని, రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కల్పిస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ చేయలేదని, ప్రజలు ప్రతిపక్షాల నిరాధార ఆరోపణలను గమనిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాలకు తగిన సమాధానం ఇచ్చి తమ ప్రభుత్వానికి మద్దతు తెలిపారని అన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని, ప్రజలు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి కోరారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు.





ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, అర్బన్ తహసీల్దార్ జయచందర్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే జీవ రక్షణ -- మన్నన్‌పల్లి గ్రామంలో "ఆరైవ్ అలైవ్" కార్యక్రమం విజయవంతం

**కొండాపూర్ ప్రజావాణి ఏప్రిల్ 22:**మండల పరిధిలోని మన్నన్‌పల్లి గ్రామంలో బుధవారం "ఆరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ సోమేశ్వరి, గ్రామ సర్పంచ్ రాంచేందర్ రెడ్డి మరియు గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సోమేశ్వరి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై విస్తృత అవగాహన కల్పించారు.రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన సూచనలు చేస్తూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, సీటుబెల్ట్ వినియోగించాలి, అధిక వేగంతో వాహనం నడపకూడదు,మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు. ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు.అలాగే గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావిస్తూ, భద్రత పెంపొందించడానికి గ్రామస్థులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు, వాహనదారులు ఉత్సాహంగా పాల్గొని ట్రాఫిక్ భద్రతపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని గ్రామ సర్పంచ్ రాంచేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, ఉప సర్పంచ్ శివ శంకర్, వార్డ్ మెంబర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, డ్వాక్రా మహిళ సంఘాలు, అంగన్వాడీ టీచర్లు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.






# మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ మహంకాళి స్వామి కి ఘనంగా సన్మానం

**● మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి స్వగృహానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో**

**జమ్మికుంట ఏప్రిల్ 22( ప్రజావాణి)**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ మహంకాళి స్వామి జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లి ఏరియాలో మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ దేశిని స్వప్న కోటి స్వగృహానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్ చైర్మన్ మహంకాళి స్వామి మాట్లాడుతూ నేను చిన్నప్పటినుండి ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన ఈ ప్రాంత నాయకులంతా కూడా ఎన్ ఎస్ యు ఐ అప్పటి నుండి నా మిత్రులు రానున్న రోజుల్లో నామినేటెడ్ పదవులలో తప్పకుండా ఈ ప్రాంతంలో కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది ఈ జిల్లాకు సంబంధించిన పెద్దలు బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న పెద్దలు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు సహకారాలతో తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు





నా వంతు సహాయ సహకారాలు కూడా ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకులకు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో దేశినీ కోటి సుంకరి రమేష్ సాయిని రవి ముద్దమల్ల రవి బొంగోని వీరన్న రామ్ రెడ్డి అజయ్ రామ్మూర్తి జమ్మికుంట కౌన్సిలర్లు మాచర్ల రాజు ఇంగిత అశోక్ యాట్లసునీత అశోక్ కాంగ్రెస్ నాయకులు పొన్నగంటి మధు నాగేంద్ర రమేష్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

# పాత వ్యవసాయ మార్కెట్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**● మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి పాలకవర్గ సభ్యులు**

**జమ్మికుంట ఏప్రిల్ 22( ప్రజావాణి)**జమ్మికుంట పాత మార్కెట్ కార్యాలయ ప్రాంగణం యందుప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ జమ్మికుంట ఆద్వర్యంలో తెలంగాణా రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ ద్వార వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం పాలకవర్గ సభ్యులుదీని అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ రైతులు మీరు పండించిన వరి ధాన్యమును గ్రామాల్లల్లో తక్కువ ధరలకు అమ్మి నష్టపోకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు గ్రేడ్ -- ఏ రకానికి ధర 2,389/- కు అమ్ముకోగలరు. రైతులకు అందుబాటులో త్రాగునీటి సౌకర్యం మరుగుదొడ్లు అన్నీ సౌకర్యాలు కల్పించడం జరిగినది కావున రైతులు నేరుగా మార్కెట్ యార్డ్ కి వచ్చి మీ యొక్క ధాన్యమును అమ్ముకోగలరు ఎండలు ఎక్కువగా ఉన్నందున అధికారులకు సూచనలిస్తూ రైతులకు బార్దాన్ సంచులు సుతీలు అందుబాటులో ఉంచుతూ కాంటాలు తొందరగా అయ్యే విధముగా చూసుకోవాలి ఆకాల వర్షం వచ్చినప్పుడు రైతులకు టార్పలిన్స్ ఇవ్వవలెను తేమ సాకుతో మిల్లుల వద్ద కోతలు, తరుగు పెట్టినచో వెంటనే మా దృష్టికి తీసుకవస్తే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందిఈ కార్యక్రమములో చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కమిటి సభ్యులు శ్రీపతి రెడ్డి సూర్య రాజేశ్వర్ రావు సదానందం దీక్షిత్ తిరుపతి శ్రీనివాస్ రషిద్ సునీల్ శ్యాం కుమార్ మార్కెట్ సిబ్బంది అడ్తిదారులు ఖరీదుదారులు హమాలీ దాడువాయి కార్మికులు రైతుసోదరులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# బైకులు వద్దు-సైకిల్ ముద్దు



**రాయికల్;ఏప్రిల్ 22 (ప్రజావాణి):** పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రస్తుతం కొనసాగుతున్న "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" లో భాగంగా పర్యావరణ అంశాలపై దృష్టి సారిస్తూ బుధవారం రాయికల్ మండలంలోని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పర్యావరణంపై స్పృహను పెంపొందిస్తూనే,విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు గ్రామ పురవీధులు గుండా బైక్ లు వద్దు- సైకిల్ ముద్దు అంటూ ఇంధన పొదుపు గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ తీసారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమ్మెత్తుల రమణి మాట్లాడుతూ.. పచ్చని ప్రకృతి స్వచ్ఛమైన వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు అమూల్యమైన కానుకగా అందించేందుకు మనందరం సంకల్పంతో ముందుకు సాగాలన్నారు.ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కను నాటి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ పర్యావరణ హితమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య,ఉపాధ్యాయులు శంకరయ్య, సత్యనారాయణ,సహబజ్ హుస్సేన్,సంజయ్ కుమార్,కమారుద్దీన్, వేణుగోపాల్,రాజగోపాల్, సురేష్,పుష్పలత,భవాని,శైలజ వంశీధర్ రావు,ఓఎస్ సాయాబు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు బీఆర్ఎస్ నేతల మద్దతు



**మేడిపల్లి ఏప్రిల్ 22( మన ప్రజావాణి)** ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమ వ్వడంతో కార్మిక జేఏసీ సమ్మెకు పిలునిచ్చిన నేపథ్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, పీర్జాదిగూడ డివిజన్ పరిధిలోని ఉప్పల్ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులకు సంఘీభావంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి పలు కీలక చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు.సంస్థ బలోపేతానికి ఆర్థిక సహాయం అందించడం,ఉద్యోగుల జీతాల పెంపు,పెండింగ్ సమస్యల పరిష్కారం,కొత్త బస్సుల కొనుగోలు,డిపోల అభివృద్ధి వంటి చర్యలతో ఆర్టీసీని కాపాడారని తెలిపారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. వెంటనే ఆర్టీసీ ఉద్యోగులతో చర్చలు జరిపి వారి డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కౌడే పోచయ్య, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,మహిళా అధ్యక్షురాలు నిర్మల,ఆకుల మధుకర్, కందుకూరి ఆంజనేయులు,బుల్లెట్ శంకర్,అశోక్ రెడ్డి,సతీష్,శ్రీ రాములు గౌడ్,అశోక్,కిరణ్ నాయక్,పాశం నరేందర్ గౌడ్,శ్రీకాంత్,అమర్ పటేల్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన ఏఎన్ఎం అంబిక, ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 22:**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల ఉపాధి హామీ కూలీలకు బుధవారం రోజున ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మరియు టాబ్లెట్లు అందజేశారు.. ఈ సందర్భంగా ఏఎన్ఎం అంబికా మాట్లాడుతూ..... ఎండ ఎక్కువగా ఉండడం వల్ల ఒక్క లీటర్ వాటర్ లో ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్ వాటర్ లో కలుపుకొని త్రాగాలని అలాగే తలనొప్పి, జ్వరం వస్తే టాబ్లెట్ వేసుకోవాలని అన్నారు.. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి మాట్లాడుతూ.... ఉదయం 6:30 నిమిషాలకు రావాలని మధ్యాహ్నం తొందరగా వెళ్లిపోవాలని అన్నారు..

# రేగులపల్లిలో యాసంగి వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బెజ్జంకి,ఏప్రిల్ 22(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని రేగులపల్లి గ్రామంలో ఐకెపి వారి ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ జంగిలి లక్ష్మీ తిరుపతి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ రైతులు ప్రతి ఒక్కరు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మీయొక్క ధాన్యాన్ని పోసి ప్రభుత్వ ధర పొందాలని, దళారులు నమ్మి మోసపోవటం తెలిపారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు రత్నాకర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, సీసీ తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు జీల లింగం, వార్డు సభ్యులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడి మృతి

**● బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు**



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్, ఏప్రిల్ 22 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుశనపల్లి శ్రీనివాస్ నిన్నటి మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు చెన్న కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకేనపల్లి సతీష్ బుధవారం రాజక్కపల్లిలోని శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉండాల్సిన వ్యక్తి ఇలా అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తాటి నాగరాజు, వార్డు సభ్యులు చెన్న అంజయ్య, చెన్న ప్రేమ్ సాగర్, బచ్చల వినయ్, ఉమ్మడి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్, మైనింగ్ శాఖ అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి: సానికొమ్ము రాంరెడ్డి



ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 పెద్దపల్లి జిల్లాలో పోలీస్ మరియు మైనింగ్ శాఖ అధికారుల పనితీరుపై విచారణ జరిపి జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని సానికొమ్ము రాంరెడ్డి డిమాండ్ చేశారు. అధికారుల వ్యవహార శైలిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తాను ప్రభుత్వ అనుమతులతో, నిబంధనల ప్రకారం మట్టి త్రవ్వకాలు నిర్వహిస్తూ, రాయల్టీ రూపంలో ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూరుస్తున్నప్పటికీ అనవసరంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. క్వారీ నిర్వహించకుండా, టిప్పర్లు నడపకుండా కాగితం రాయించి ఒత్తిడి తెస్తున్నారని, పోలీస్ శాఖపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గ్రామ పంచాయితీ ప్రజాప్రతినిధులు రూ. 5 లక్షలు డిమాండ్ చేశారని కూడా ఆయన పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన కొందరు చిన్న నాయకుల సహకారంతో తనపై ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఆరోపిస్తూ, పోలీస్ మరియు మైనింగ్ శాఖ అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తూ ఒక వర్గానికే మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా, ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మట్టి త్రవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై సంబంధిత శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే తమలాంటి వారిపైనే ఎందుకు ఈ విధమైన చర్యలు తీసుకుంటున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# కౌన్సిలర్ ఒగ్గు రమేష్ తల్లికనకమ్మ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే

- కనకమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ములుగు దిలీప్





జమ్మికుంట ఏప్రిల్ 22 (ప్రజావాణి) :జమ్మికుంట కౌన్సిలర్ ఒగ్గు రమేష్ తల్లి కనకమ్మ మృతి చెందగా స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ ఒగ్గు రమేష్ తల్లి కనకమ్మ ఇటీవల మృతిచెందగా వారి స్వగ్రామం మడిపల్లి లో కనకమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి కనకమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించి వారికుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్స్ చింతల శ్రీనివాస్ అజయ్ రావువెంకటేష్.జానీ జితేందర్ రమేశ్ ఓరెమ్ ధర్మారావు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతిని ప్రేమించు భవిష్యత్తును రక్షించు

- చెట్టు నాటితే జీవం నిలుస్తుంది



ప్రజావాణి శాయంపేట :మండలంలోని జోగంపల్లి గ్రామంలో ప్లాస్టిక్ తగ్గించు భూమిని కాపాడు భూమి లేకపోతే జీవం లేదు పచ్చని భూమి -- సురక్షిత జీవితం నీటి ప్రతి చుక్క భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ తగ్గించు -- భూమిని కాపాడు భూమి మన ఇల్లు -- దాన్ని శుభ్రంగా ఉంచుకోండి ప్రకృతి రక్షణే నిజమైన అభివృద్ధి చెట్టు నాటు -- భూమికి శ్వాస ఇవ్వు కొంచెం పెద్ద స్లోగన్స్ ఈరోజు భూమిని కాపాడితే రేపటి తరాలకు జీవితం ఉంటుంది ప్రకృతిని కాపాడడం అంటే మనల్ని మనం కాపాడుకోవడం ప్రతి ఒక్కరు ఒక చెట్టు నాటితే భూమి మళ్లీ పచ్చబడుతుంది గాలి, నీరు, నేల -- ఇవే మన జీవనాధారం అని అన్నారు ఎర్త్ డే ప్రోగ్రాం లో పాల్గొన్నవారు ఎండి అనిపా, పి యు ఎం జి మానస చౌదరి సహాయకులు ఎస్కే గౌస్ సునీల్ పాల్గొనడం జరిగింది

# సమ్మె ప్రభావంతో రోడ్డెక్కని బస్సులు.... డిపోలకే పరిమితం

- ఉప్పల్ డిపో ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా సిపిఐ పార్టీ నాయకులు



మేడిపల్లి ఏప్రిల్ 22( మన ప్రజావాణి) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు చేస్తున్నటువంటి సమ్మెకు మద్దతుగా మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో జేఏసీ ఆర్టీసీ కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ మార్చి 13న సమ్మె నోటీసు ఇచ్చిన 41 రోజుల తర్వాత, ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కార్మికుల యొక్క డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని,ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఆర్టీసీ కార్మికులకు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికులు 2021 వేతన సవరణ 30% ఫిట్‌మెంట్‌తో అమలు, ప్రభుత్వ ఉద్యోగులతో సమానత,పెండింగ్ బకాయిలు-- పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపు, డ్రైవర్లు--కండక్టర్ల ఔట్‌సోర్సింగ్ నిలిపివేత, 2019 సమ్మె కేసుల ఉపసంహరణ,సస్పెండ్ అయిన కార్మికుల పునఃస్థాపన,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం అనే డిమాండ్లతో పోరాటం చేస్తున్నారు. వారి డిమాండ్లను వెంటనే అమలుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్,ఏఐటీయూసీ డిప్యూటీ కార్యదర్శి దండు రమేష్,సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి,బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల,బి కే యం య మండల కార్యదర్శి,అధ్యక్షులు కే మహాలక్ష్మి,భూతం ఐలయ్య, మండల కౌన్సిల్ సభ్యురాలు ఏ రమాతార,సిపిఐ పార్టీ నాయకులు గణేష్,ఇస్తారి. తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కుట్టు మిషన్ లు శిక్షణ ఇచ్చారు..

- శిక్షణ ముగిసి ఆరునెలలు గడిచిన కుట్టు మిషన్లు ఇవ్వలేదు ..
- ఎమ్మెల్యే గౌతు శిరీష కు వినతి పత్రము ఇచ్చారు
- తమకు న్యాయము చేయాలని బాధిత మహిళలు






పలాస ప్రజావాణి ప్రతినిధి :ప్రభుత్వము వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా కుట్టు మిషన్లు శిక్షణ ఇచ్చారనీ ,ఆరు నెలలు కావస్తున్న తమకు కుట్టు మిషన్లు ఇవ్వలేదని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. పలాస మున్సిపాలిటీ లో నీ మహిళలకు కుట్టు మిషన్లు శిక్షణ ఇచ్చారు . శిక్షణ పూర్తి చేసి ఆరు నెలలు కావస్తున్న కుట్టు మిషన్లు ఇవ్వలేదని బాధిత మహిళలు అవేదన వ్యక్తము చేస్తున్నారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే గౌతు శిరీష కు అలాగే మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాలు అందించామని వారు తెలిపారు. శిక్షణా పూర్తి అయి ఆరునెలలు గడుస్తున్న ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో లబ్ధి దారులు ఆవేదన చెందుతున్నారు. వెనుకబడిన తరగతులు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ లు శిక్షణ ఏడాది క్రితము స్వయంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంబించారు. శిక్షణ పూర్తి అయి ఆరునెలలు గడుస్తున్న ఇప్పటి కి వారికి ఉచితంగా మిషన్లు పంపిణీపై ఉలుకు పలుకు లేదు ఈ విషయంపై లబ్ధి దారులు ఎమ్మెల్యే గౌతు శిరీష కు,మున్సిపల్ కమిషనర్ కు విన్నవించినా ఎటువంటి స్పందన లేకపోవడంతో లబ్ధి దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారూ. మరియు ఈ శిక్షణ కు ఆపరేటర్ గా బమ్మిడి జోత్స్న ట్రైనర్ గా రానా భారతి వ్యవహరించారు. వీరికి ఇప్పటి వరకు కూడా ఎటువంటి జీతభత్యాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు ఈ విషయంపై ఎమ్మెల్యే గౌతు శిరీష కలుగజేసుకొని మాకు న్యాయం చేయాలని కోరుతున్నాము ..

# అమెరికన్ సామ్రాజ్యవాద అధర్మ యుద్ధాలను ఖండించాలి..

- లెనిన్ జయంతి సందర్భంగా
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జగ్గంపేటలో శాంతి ర్యాలీ..








పలాస ప్రజావాణి ప్రతినిధి :మార్క్సిస్టు మహోపాధ్యాయుడు వి ఐ లెనిన్ 156 వ జయంతి మరియు సిపిఐ (ఎం.ఎల్) పార్టీ ఆవిర్భావం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, ఏఐఎఫ్ టు యు, పిఓడబ్ల్యు (స్త్రీ విముక్తి), పి డి ఎస్ యు (విజృంభణ) తదితర ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం జగ్గంపేటలో స్థానిక ట్రావెల్స్ బంగ్లా నుండి పోలీస్ స్టేషన్, బస్టాండ్ మీదుగా పంచాయతీ కార్యాలయం వరకు తిరిగి పంచాయతీ కార్యాలయం నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. సామ్రాజ్యవాద అధర్మ యుద్ధాలు నశించాలి, సామ్రాజ్యవాద దోపిడీ విధానాలు నశించాలి, నూతన ప్రజా స్వామిక విప్లవం వర్ధిల్లాలి అంటూ వి ఐ లెనిన్కు జోహార్లు అర్పిస్తూ ప్ల కార్డులతో లెనిన్ చిత్రపటాన్ని ప్రదర్శిస్తూ ఈ ప్రదర్శన కొనసాగింది. అనంతరం ఎంపీడీవో ఆఫీస్ వద్ద పిడిఎస్యు (విజృంభణ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ నేతృత్వంలో ఆటో స్టాండ్ లో ఏర్పాటుచేసిన సిపిఐ (ఎం.ఎల్) జెండాను ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, ఆవిష్కరించారు. అనంతరం మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు వి ఐ లెనిన్ చిత్రపటానికి ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రమేష్, పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు,ఏఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మడికి సత్యం, కుంచె అంజిబాబు, పిడిఎస్యు ( విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి)నాయకులు రెడ్డి దుర్గాదేవి, తదితర ప్రజా సంఘాల నాయకులు వి ఐ లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ సామ్రాజ్యవాదం ప్రపంచ యుద్ధాలకు కారణమని అన్నారు. విప్లవాలే ముందుగా విజయవంతం అయితే సామ్రాజ్యవాదం అంతమైపోతాయి అన్న లెనిన్ మహాశయుని సూత్రీకరణలు ఈనాటికి అక్షర సత్యాలుగా మన ముందు ఉన్నాయన్నారు. అమెరికా ఏకచత్రాధిపత్యం అత్యంత దుర్మార్గంగా దేశాధినేతలను హతమార్చేదాక ఎగబాకిందన్నారు. ఐక్యరాజ్యసమితి చాటర్ను, జెనీవా ఒప్పందాలను, వినాశకర యుద్ధాల్లో పర్యావరణ పరిరక్షణను అన్నింటిని ఉల్లంఘిస్తోందన్నారు. ఇరాన్ పై జరుగుతున్న అమెరికా ఇజ్రాయిల్ సంయుక్త దాడులను ఖండించాలన్నారు. దేశంలో సామ్రాజ్యవాద దోపిడీ విధానాలు అవలంబిస్తున్నారని, అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ చెప్పిందానికల్లా తల ఊపుతూ నరేంద్ర మోడీ ఈ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా పీడిత ప్రజల విముక్తి కోసం మార్క్సిజం, లేనిన్ నిజం, మావో ఆలోచన విధానమే శరణ్యమన్నారు. సామ్రాజ్యవాద దురాహంకార అధర్మ యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా లెనిన్ స్ఫూర్తితో, ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు డాన్ శీను, సోమరాజు, శ్రీను,లోవరాజు, రాంబాబు, రమణ, వేరు గనకమ్మ, సోమాయిలీ, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# విజయగిరిలో హిందూ సమ్మేళనం

- ప్రపంచంలో కెల్లా హిందూ ధర్మం గొప్పది
- ఆర్ఎస్ఎస్ కరీనగర్ విభాగ కార్యవా పాక సత్యనారాయణ
- స్వామీజీ ఎస్పీ వెంకటాచార్యులు వివేకానంద కేంద్ర కార్యకర్త గుండా సుధా







జమ్మికుంట ఏప్రిల్ 22 (ప్రజావాణి)రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జమ్మికుంట ఖశీద ఆధ్వర్యంలో విజయగిరి ఉప మండలంలో హిందూ ధర్మ సమ్మేళనం నాగం పేట గ్రామంలో మంగళవారం సాయంత్రం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి స్వామీజీ ఎస్పీ వెంకటాచార్యులు వివేకానంద కేంద్ర కార్యకర్త గుండా సుధా పాల్గొని హిందూ ధర్మం హిందూ కుటుంబాల సంస్కృతి సంప్రదాయాలు గురించి వివరిస్తూ శ్రీరామ జయరామ జయ జయ రామరామలక్ష్మి జానకి జై బోలో హనుమాన్ కిఅని నినాదాలు చేస్తూ గ్రామంలో మారుమోగుతూ అంగరంగ వైభవంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మద్దూరి జగదీశ్వర్ నరసింహారెడ్డి సర్పంచ్ కప్పల పోశెట్టి టేకుర్తి గ్రామ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్ బాపూరావు కెవిడే కుమార్ స్వామి ఉపసర్పంచ్ వెంగళ సుమలత లింగమూర్తి ఆర్ఎస్ఎస్ కండ కార్యవా దాసరి రవీందర్ ఎక్కడి రఘుతం రెడ్డి ఆకుల రాజేందర్ సంపెల్లి సంపత్ రావు టంగుటూరి రాజ్ కుమార్ పొట్టల మల్లేష్ అవును తిరుపతి పాకల రవీందర్ రెడ్డి పొన్నగంటి రవికుమార్ దయ్యాల ప్రభాకర్ కామ ప్రశాంత్ అనేకమంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రైతును రాజుగా చూడాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం:

- ఎమ్మెల్యే విజయరమణ రావు
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి -- కటింగ్ లేకుండా కొనుగోలు





ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఓదెల, ఏప్రిల్ 22:రైతును రాజుగా చూడాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు అన్నారు. బుధవారం ఓదెల మండలంలోని గుండ్లపల్లి, కనగర్తి, మడక, పోత్కపల్లి, శానగొండ, బాయమ్మపల్లి, ఇందుర్తి, గుంపుల, గూడెం గ్రామాల్లో సింగిల్ విండో సొసైటీ, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపల్లి నియోజకవర్గంలో వరి ధాన్యాన్ని కటింగ్ లేకుండా, మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాల్వ శ్రీరాంపూర్, ఓదెల మండలాల రైతులు వేసవిలో సాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం తన నాయకత్వంలో ఆ సమస్యలను పూర్తిగా పరిష్కరించామని అన్నారు. రైతుల పంటల విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వరి ధాన్యం కటింగ్ పూర్తిగా నిలిపివేసి రైతులకు న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాల్లో 40 కిలోల బస్తాకు 3 నుంచి 10 కిలోల వరకు కటింగ్ చేసేవారని విమర్శించారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా నేరుగా మిల్లులకు ధాన్యం తరలిస్తున్నామని తెలిపారు.

రైతులు పంట కోత సమయంలో శుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి, తాలు, చెత్త రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోత్కపల్లిలో మార్క్‌ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రం నడుస్తోందని, ఓదెలలో కూడా కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఓదెల మండలంలో 2024--25 సంవత్సరానికి సన్న వడ్లకు రూ. 6.67 కోట్ల బోనస్ అందించగా, 2025--26లో రూ. 13.52 కోట్ల బోనస్ రైతులకు లభించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో రైతు భరోసా కింద ఎకరాకు రూ. 6000 చొప్పున సహాయం అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో మొక్కజొన్న పంటను కొనుగోలు చేయలేదని, ప్రస్తుతం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు జరుగుతోందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బోనస్, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాల ద్వారా రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 25.42 లక్షల రైతులకు రూ. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేశామని తెలిపారు. ప్రస్తుతం సాగునీరు సమృద్ధిగా అందడంతో ఎకరాకు 40 నుంచి 60 బస్తాల దిగుబడి వస్తోందని, రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని, ప్రభుత్వం రైతుల కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలున్నంత వరకు విప్లవ ఉద్యమాలు ఆగవు ...

- నక్సల్బరీ పోరాట జ్వాలలో పుట్టిన కమ్యూనిస్టు పార్టీకు మరణము లేదు
- బరేషన్ రాష్ట్ర పార్టీ నేత బుగతా .బంగార్రాజు

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** దేశములో పీడింపబడుతున్న ప్రజలు ఉన్నంత వరకు విప్లవ ఉద్యమాలు ఉంటాయని , నక్సల్బరీ పోరాటము జ్వాల లో పుట్టిన కమ్యూనిస్టు పార్టీకు మరణము లేదనీ సీపీఐ ఎం .ఎల్ .లిబరేషన్ రాష్ట్ర నాయుడు బుగత. బంగార్రాజు స్పష్టము చేశారు. పలాస లోని కోసంగి పురము వద్ద పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామాజికభవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు.పాలకులు అనేకసార్లు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమము ముగిసిందని ప్రచారాలు చేశారని ఈసందర్భంగా గుర్తు చేశారు.కామ్రేడ్ లెనిన్ జయంతిని పురస్కరించుకొని "శ్రామిక ప్రజల సామాజిక భవనం ఎర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు .ఈ సభకు జల్లా కార్యధర్శి తామాడ సన్యాసిరావు అధ్యక్షతన సామాజిక భవనం ప్రాంగణం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ హరనాథ్ చేతులు మీదుగా ప్రారంబిండం జరిగింది. రాష్ట్ర కార్యధర్శి కామ్రేడ్ బుగతా బంగార్రావు కార్మిక వర్గ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే లెనిన్ చిత్ర పటానికి పూల మాల వేసారు. సమావేశ ప్రాంగాణాన్ని సీనియర్ నాయకులు మద్దిల మల్లేశ్వరరావు ప్రారంబించారు. ప్రదాన వక్తగా సిపిఐ యంయల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బుగతా బంగార్రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి. హరనాద్, సీనియర్ నాయకులు మద్దిల మల్లేశ్వరరావుతో పాటు న్యూడెమొక్రసీ జిల్లా కార్యధర్శి తాంద్ర ప్రకాష్, సహాయకార్యదర్శి వంకల మాదవరావు, సిపియం నాయకులు కోనారి మోహనరావు, సిపిఐ నాయకులు సుందర్ లాల్,పోరాట నాయకులు కొమర



వాసు, మార్పు పద్మనాభం, దాసరి శ్రీరాములు, అంబటి క్రిష్ణమూర్తి,మద్దిల రామారావు, బమ్మిడి ఆనందరావు,పుచ్చ దుర్యోధనరావు తదితరులు ప్రశంగించారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం రెండవ నెలలోకి ప్రవేశించింది. అమెరికా సామ్రాజ్యవాదం గ్లోబల్ ఆధిపత్యానికి ఈ యుద్ధం పెద్దమొత్తంలో దెబ్బగా మారింది ఇరాన్ గొప్ప స్థైర్యాన్ని ప్రదర్శిస్తూ చనిపోయిన నాయకుల స్థానాలను వెంటనే కొత్తవారితో భర్తీ చేసిందినీ తెలిపారు .యుద్ధం వలన అన్ని దేశాలలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారనీ, వంట చేసుకొనే గ్యాస్ నుండి సరుకులు ధరలు ఆకాశానికి పెరిగినది అనేక దేశాలలో కోట్ల మంది శ్రామిక ప్రజల ఉపాధికి గండిపడింది గుర్తు చేశారు.





అమెరికా యుద్ధానికి దేశంలో లక్షలాది కార్మికులు ఉపాధి కోల్పోయారు.. మనదేశంలో ప్రత్తి పండించే రైతులు,జీడి రైతులు, ఆక్వా ఉత్పత్తులు, వస్త్ర పరిశ్రమ దెబ్బతిన్నది మన భారత పౌరులను సంకెళ్లు వేసి అమెరికా వెళ్ళగొడితే మోడీ ప్రభుత్వం పన్నెత్తి మాట పలకకుండా మౌనం వహించిందన్నారు.. ప్రజా పోరాటాలకు భారత ప్రజల్లో సంకేతాలు కనిపిస్తున్నది. ఇటువంటి సమయంలో సీపీఐ ఎం ఎల్ కామ్యూనిస్టు జెండాను నిబ్బరంగా ఎగురవేసి సోషలిస్టు ప్రజా స్వామ్యమునకై పోరాటాన్ని ఉమ్మడి గా పోరాటాలు ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు.

# (8) ఎనిమిదో వార్డు నుండి ఎంపిటిసిగా బాలాజీ పోటీకి సిద్ధం..

- ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి! అభివృద్ధి చేసి చూపిస్తా!
- ఆడపిల్ల పుడితే ఆర్థిక సాయం రెండు వేల రూపాయలు అందజేస్తా.



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి ఏప్రిల్ 22:** కామారెడ్డి జిల్లా జుక్కల్ (8) ఎనిమిదో వార్డు నుండి బాలాజీ ఎంపిటిసిగా పోటీ చేస్తున్నాను.. కాబట్టి ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించండి.. వార్డు లను అభివృద్ధి చేసి చూపిస్తా ! ప్రజల మధ్య తిరుగుతూ ప్రజల సమస్య పరిష్కరిస్తానని అలాగే నీటి సమస్య, డ్రైనేజీలు, సీసీ రోడ్డులు , విధి బల్బులు, ఏర్పాటు చేస్తానని అన్నారు.. వార్డు లో ఏ సమస్య ఉన్న గాని సమస్యను పరిష్కరిస్తానని ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి మీ కన్నా బిడ్డగా మీ ముందుకు వస్తున్నాను అలాగే నా వార్డు లో ప్రజలకు ఆడపిల్ల పుడితే నా వంతు ఆర్థిక సాయం 2000 రూపాయలు అందజేస్తానని మాట్లాడారు. కాబట్టి ఒకసారి అవకాశం ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపిస్తారని కోరుతున్నాను..

# పెద్దపల్లి బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఖర్గే దిష్టిబొమ్మ దహనం





**ప్రజావాణి పెద్దపల్లి, ఏప్రిల్ 22:** పెద్దపల్లి మండల కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు.తమిళనాడులో నిర్వహించిన ఎన్నికల సభలో ఖర్గే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వేల్పుల రమేష్ మాట్లాడుతూ, దేశ ప్రధానిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహార శైలి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. దేశాన్ని దీర్ఘకాలం పాలించిన పార్టీగా కాంగ్రెస్ ఇలాంటి వ్యాఖ్యలకు దిగడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోల్సాని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్, మండల ఉపాధ్యక్షులు మేడగొని శివయ్య, కోశాధికారి గాదాసి సతీష్, ముంజ రాజేందర్, శివ, యువమోర్చా మండల అధ్యక్షుడు రేండ్ల వేణు, పోగుల రాజు, కుక్క అంజి, సిందే శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి...

- ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై ఇంజనీర్లతో సమీక్ష.
- సంబంధిత అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ భాస్కరరావు.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రోజు మినీ



మీటింగ్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇంటి కళ నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే స్లాబ్ లెవెల్ పూర్తి అయిన ఇండ్లకు గృహ ప్రవేశాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డి శ్రీరాములు , డి.ఈ ఏ.ఈలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థినులకు ఉపాధ్యాయుల ఆసరా..

- రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేత
- అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల మానవత్వం

**చెన్నారావుపేట ఏప్రిల్ 22 (ప్రజావాణి)** నిరుపేద విద్యార్థినుల పట్ల అమీనాబాద్ తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం తమ ఉదారతను చాటుకున్నా రు.తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన విద్యార్థినుల కుటుంబానికి అండగా నిలిచారు.?వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన విద్యార్థినులు కుక్కల సింధు, రమ్య గతంలోనే తల్లిని కోల్పోయారు. కాగా, ఇటీవల తండ్రి కూడా మరణించడంతో ఆ పిల్లలు అనాథలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న అమీనాబాద్ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టే జ్యోతి,



ఉపాధ్యాయ బృందం మోడల్ స్కూల్ ఇతర సిబ్బంది బుధవారం ఉప్పరపల్లిలోని వారి నివాసానికి వెళ్లారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.బాధిత విద్యార్థినుల చదువుకు, తక్షణ అవసరాలకు ఆసరాగా ఉండాలనే ఉద్దేశంతో ప్రిన్సిపాల్, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ స్టాఫ్ తమ వంతుగా



సేకరించిన రూ. 15,000 నగదును విద్యార్థినులకు అందజేశారు. గురువులే తల్లిదండ్రులై ఆదుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.?ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూరిబాబు, రాజేంద్రప్రసాద్, షరీఫ్, మహేందర్, రవి, సురేష్, మంజుల మరియు నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి చక్కగా చదివిస్తాం





**రాయికల్; ఏప్రిల్ 22 (ప్రజావాణి) :** ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించండి, మేం చక్కగా చదివిస్తామని భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మెత్తల రమణి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ముందస్తుగా బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం రాయికల్ మండలంలోని వీరాపూర్, ఒడ్డేలింగాపూర్, చింతలూరు,బోర్నపెల్లి, భూపతిపూర్ గ్రామాల్లో విద్యార్థుల వివరాలు సేకరించి,ఆయా విద్యార్థుల ఇంటింటికి వెళ్లి అడ్మిషన్ తీసుకున్నారు.విద్యార్థులనుండి మంచి స్పందన లభించింది.పాఠశాలలో జరుగుతున్న ఎన్ఎంఎంఎస్ కోచింగ్ గురించి,శ్రీమేధ ట్రస్ట్ లో సెలెక్షన్ కోసం స్పెషల్ కోచింగ్, సైన్సుడే,మ్యాథ్స్ డే మరియు పాఠశాలలో 10వ తరగతికి ఉదయం,సాయంత్రం నిర్వహించిన ప్రత్యేక తరగతులు,విద్యాభివృద్ధి కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మెత్తుల రమణీ,సీనియర్ ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య,ఉపాధ్యాయులు శంకరయ్య,సత్యనారాయణ,సహబజ్ హుస్సేన్, సంజయ్ కుమార్, వేణుగోపాల్, సురేష్, పుష్పలత, భవాని,శైలజ, వంశీధర్ రావు, కోల రాజ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం


**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 22** పెద్దపల్లి: అంబేద్కర్ చౌరస్తా వద్ద సాదా బైనమాల సమస్య పరిష్కారానికి చారిత్రాత్మకమైన జీవో నెంబర్ 76ను తీసుకువచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీ శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే శ్రీ విజయరామనారావు చిత్రపటాలకు సామాజిక కార్యకర్త కొంకటి లింగమూర్తి, అడ్వకేట్ పుల్లూరి స్వామి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కొంకటి లింగమూర్తి మాట్లాడుతూ, మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ద్వారా అనుభవదారు కాలమ్‌ను తొలగించి, కేవలం పట్టాదారు పేరును మాత్రమే ఉంచడం వల్ల చాలా మంది రైతులు నష్టపోయారని విమర్శించారు. సంవత్సరాలుగా భూములు సాగు చేస్తున్న రైతులు హక్కులు కోల్పోయారని తెలిపారు. సాదా పేపర్లపై భూములు కొనుగోలు చేసిన వారు, అమ్మిన వారి మరణం తర్వాత వారసులు వివాదాలు సృష్టిస్తున్నారని చెప్పారు.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం



అనుభవదారు కాలమ్‌ను పునరుద్ధరించి, గ్రామ సభల ద్వారా భూమి యాజమాన్యంపై విచారణ జరిపి, వాస్తవంగా సాగు చేస్తున్న వారికి హక్కులు కల్పించాలని కోరారు.ఇంకా, గత ప్రభుత్వం హరితహారం పేరుతో సాగు భూములను స్వాధీనం చేసుకోవడం వల్ల రైతులు నష్టపోయారని, వారికి ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇనాం సహా అన్ని రకాల భూములను సాగు చేస్తున్న వారికి హక్కులు కల్పించాలని సూచించారు.జీవో 76 ప్రకారం, సాదా పేపర్లపై లేదా బాండ్ పేపర్లపై భూమి కొనుగోలు చేసిన వారికి ఇప్పటివరకు అమ్మిన వారి అఫిడవిట్ అవసరం ఉండేది. అయితే ఇప్పుడు కొనుగోలు చేసిన వ్యక్తి స్వయంగా అఫిడవిట్ సమర్పిస్తే, సాక్షుల విచారణ అనంతరం భూమి బదలాయింపు జరగనుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ఖలీఫ్, ఎర్రగుంట రాములు, నేతరి లక్ష్మణ్, ఎండి బాబు జాన్ తదితరులు పాల్గొన్నారు.

# బోయకొండలో మహిళలకు అవగాహన కార్యక్రమం





**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 22:** అన్నమయ్య జిల్లా, ఎస్పీ శ్రీ దిరజ్ కునుబిల్లి, ఆదేశాల మేరకు బోయకొండలో శక్తి టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి సబ్ఇన్‌స్పెక్టర్ చిన్న రెడ్డప్ప మరియు పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు వివిధ అంశాలపై మార్గనిర్దేశం చేశారు.కార్యక్రమం లో ముఖ్యంగా టీనేజ్ వయస్సులో కలిగే ఆకర్షణలను నియంత్రించకపోతే భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ఉదాహరణలతో వివరించారు. పిల్లల రక్షణకు సంబంధించిన పోక్సో చట్టం పై సమగ్ర అవగాహన కల్పించారు. చదువుతో వ్యక్తిగత అభివృద్ధి సాధించడం, సమాజంలో ఆదర్శప్రాయంగా ప్రవర్తించడం, తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకుండా బాధ్యతగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు.అలాగే చిన్నచిన్న విషయాలకు గొడవలు పడకుండా సహనంతో వ్యవహరించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలు మరియు సెల్‌ఫోన్ల ద్వారా జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండే విధానాన్ని వివరించారు. గంజాయి, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు తెలియజేశారు. మహిళలు, పిల్లల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన శక్తి యాప్ వినియోగం, అత్యవసర సహాయ నంబర్లు 1930, 112, 1098 గురించి కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడంతో పాటు బాధ్యతాయుత ప్రవర్తన అలవర్చడమే లక్ష్యమని పోలీసు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు బి. మునికుమార్ నాయక్, శశికళ, మణికంఠ, వీణ కుమారి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు:కల్లూరి రామచంద్రారెడ్డి...

- న్యాయస్థానం తీర్పును స్వాగతిస్తున్నామన్న బీఆర్ఎస్ నేత.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి ప్రతినిధి ఏప్రిల్ 22** మేడిగడ్డ కుంగుబాటు వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లి రాజకీయ లబ్ధి పొందాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలకు హైకోర్టు తీర్పుతో గట్టి ఎదురుదెబ్బ తగిలిందని యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ నేత కల్లూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. న్యాయ స్థానం ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పును తాము మనస్ఫూర్తిగా స్వాగ తిస్తున్నామని , ఆయన ప్రకటించారు. బుధవారం రోజు మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ప్రాథమిక హక్కులను , సహజ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కడమే కాకుండా , కనీస విచారణ లేకుండా ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక చెల్లదని న్యాయస్థానం స్పష్టం చేయడం ప్రభుత్వానికి చెంపపెట్టు అని కల్లూరి రామచంద్రారెడ్డి అభివర్ణించారు. కాళేశ్వరం వంటి బృహత్తర ప్రాజెక్టులో వందలాది కాంపోనెంట్లలో మేడిగడ్డ ఒకటని , కేవలం రెండు పిల్లర్లు కుంగితే లక్ష కోట్లు కొట్టుకుపోయాయంటూ కాంగ్రెస్ గత రెండేళ్లుగా 'గోబెల్స్' ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించిందని మండిపడ్డారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 22 (ప్రజావాణి )లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (22.04.2026) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించ బడుతున్నాయి.ఈ ఉదయం సాక్షిగణపతి స్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం,కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది.అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## క్యాన్సర్ అవగాహన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ

మన ప్రజావాణి, అందోలు ప్రతినిధి: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్ లోని తన నివాసంలో గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవేర్నెస్ డ్రైవ్ రన్ పై రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ నివారణ, అవగాహన పై ప్రపంచవ్యాప్తంగా సుమారు 130 దేశాలలో చేపట్టిన 'వరల్డ్ లార్జెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ డ్రైవ్ రన్' కోసం చేపట్టిన అవేర్నెస్ రన్ కార్యక్రమం గురించి నిర్వాహకులు మంత్రికి వివరించారు. గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్' ను హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో అక్టోబర్ నెల 11వ తేదీ 2026 న ఘనంగా నిర్వహించబోతున్నట్లు వారు తెలిపారు. గత సంవత్సరం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ లో సుమారు 35 వేల మంది, 130 దేశాలలో సుమారు 3 లక్షల మందికి పైగా క్యాన్సర్ అవేర్నెస్ రన్ లో పాల్గొన్నారని వారు మంత్రికి తెలియజేశారు. గ్రేస్ ఫౌండేషన్



ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా 130 దేశాలలో క్యాన్సర్ అవేర్నెస్ డ్రైవ్ పై చేపట్టిన కార్యక్రమాలను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన క్యాన్సర్ నివారణ, అవగాహన కార్యక్రమాల గురించి వెల్లడించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి అనుమానితులకు స్క్రీనింగ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల ప్రభుత్వ ఆసుపత్రిలలో క్యాన్సర్ డే కేర్ సెంటర్ లను, కీమోథెరపీ సేవలను అందుబాటులో ఉంచామన్నారు. క్యాన్సర్ బాధితులకు అండగా నిలుస్తున్నామన్నారు. క్యాన్సర్ చికిత్సలకు ఎం.ఎన్.జే క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, నిమ్స్ ఆస్పత్రిలో అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ సేవలను అందిస్తున్నామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ సీఈవో డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి, యశోద ఆస్పత్రి ప్రతినిధి డాక్టర్ సాయి కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు.

## చిన్నారుల సందడితో మల్కాపూర్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా వార్షికోత్సవం.





కొండాపూర్( ప్రజావాణి)ఏప్రిల్ 22 : మండలంలోని మల్కాపూర్ అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్ , సీడీపీఓ చంద్రకళ మేడం, సూపర్వైజర్ ఉమారాణి మేడం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారులు పాటలు, నృత్యాలు, వినోదాత్మక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. చిన్నారుల ప్రతిభను చూసి అతిథులు ప్రశంసలు కురిపించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లలకు బహుమతులు అందజేసి, వారిని ప్రోత్సహించారు.సీడీపీఓ చంద్రకళ మేడం మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమని, పిల్లలకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్య అందించడంలో సిబ్బంది కృషి ప్రశంసనీయం అన్నారు. సూపర్వైజర్ ఉమారాణి మేడం కూడా పిల్లల విద్యా అభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్ర అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ప్రవీణ్, వార్డు మెంబర్లు,అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జీఎస్సార్..

రేగొండ ఏప్రిల్ 22( ప్రజావాణి):-పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఈరోజు బుధవారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో రేగొండ మరియు కొత్తపల్లి గోరి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను 118 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మొత్తం 1,18,13,688/- రూపాయల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా కొంత ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధికి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే అనేక ప్రజా ప్రయోజనకరమైన పనులను చేపట్టిందని ఆయన తెలిపారు ముఖ్యంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం (మహాలక్ష్మి పథకం) గృహ



వినియోగదారులు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందించి వైద్య సేవలను 10 లక్షల రూపాయల వరకు పెంపు,పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ షాపుల్లో సన్న



బియ్యం పంపిస్తూ, కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు, ఇలాంటి ఎన్నో హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిషయ్య,ఆయా మండలాల ఎమ్మార్వోలు,ఎంపీడీఓలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న ముదిరాజ్ సేవా సమితి సంస్థ



రేగొండ ఏప్రిల్ 22( ప్రజావాణి):-పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పెసరు రాజన్న ఆదేశానుసారం పల్లెబోయిన నాగరాజు ముదిరాజ్ సమాచారం మేరకు పీఆర్ ముదిరాజ్ సేవా సమితి భూపాలపల్లి జిల్లా బాధ్యులు రావుల కుమారస్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో రేగొండ మండలం నారాయణపురం గ్రామంలో ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన నిరుపేద కుటుంబానికి చెందినటువంటి మోటం సదయ్య ముదిరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించి 7500 రూపాయలు స్తానిక ముదిరాజ్ కుల పెద్దలు మోటం మొగిలి ముదిరాజ్ సమక్షంలో ఆర్థిక సహకారం అందించారూ తదనంతరం పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ.....ముదిరాజ్ బిడ్డలు దానం చేసే స్థాయికి ఎదగాలి అన్నారు ఈ కార్యక్రమంలో పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ భూపాలపల్లి జిల్లా బాధ్యులు రావుల కుమారస్వామి బీజేపీ జిల్లా నేత సుంకరి మనోహర్ లోకేష్ దండు చిరంజీవి ముదిరాజ్ స్తానిక ముదిరాజ్ కుల పెద్దలు మోటం మొగిలి ముదిరాజ్ , స్పాట్ వాయిస్ రిపోర్టర్ మోటం రాజు ముదిరాజ్ మరియు కీర్తిశేషులు మోటం సదయ్య కుటుంబ సభ్యులు, బందు మిత్రులు పాల్గొన్నారు.

## ప్రపంచ ధరిత్రి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఇందుర్తి పాఠశాలలో ప్రపంచ భూమి దినోత్సవం

● జిల్లా కన్వీనర్ గా వ్యవహరిస్తున్న బి.ఓదెలు కుమార్

జమ్మికుంట ఏప్రిల్ 22 (ప్రజావాణి)ప్రపంచ ధరిత్రి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఇందుర్తి పాఠశాలలో ప్రపంచ భూమి దినోత్సవం జరుపుకోవడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎర్త్ అండ్ ఎన్విరాన్మెంట్ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్రంలోని ఎన్జీఆర్ఐ లో పనిచేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ అభ్యే బన్సల్ సహకారంతో విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ క్విజ్ స్లోగన్స్ కాంపిటీషన్స్ తో పాటు మొక్కల పెంపకం ఇందుర్తి గ్రామంలో భూమిని కాపాడండి వృక్షాలను పెంచండిఅనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది జిల్లా కన్వీనర్ గా వ్యవహరిస్తున్న బి.ఓదెలు కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను తగ్గించడం పర్యావరణాన్ని రక్షించడం అలాగే భూమి మనకు కల్పిస్తున్న అవకాశాల యొక్క గొప్పదనాన్ని వివరించడం జరిగినది తదుపరి విద్యార్థులు ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపన్యాసం ఇవ్వడం జరిగినదిఅలాగే ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి అయిన జయప్రద పర్యావరణ పరిరక్షణకు ఎలా పాట పాడాలో వివరించడం జరిగినదిగెలుపొందిన విద్యార్థులకు మెమంటోస్




మెడల్స్ పెన్నులు తో పాటు అందరికీ స్వీట్ పంపకం చేయడం జరిగినదిఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తిరుపతి మంజుల వేణు ఎస్విఆర్ చారి ఓదెలు కుమార్ మాధవి పవన్ కుమార్ శ్రీదేవి సబిత సూర్య ప్రకాష్ నిహారిక సత్యనారాయణ మునిందర్ పాటు గ్రామ ప్రజలు కూడా పాల్గొనడం జరిగినది.






## నంద్యాల జిల్లా సుండిపెంట లోని సెంట్రల్ లొకాలిటీ ఎలిమెంటరీ మోడల్ స్కూల్ అద్భుతంగా కలిగిన సౌకర్యాలు



నంద్యాల జిల్లా సుండి పెంట ఏప్రిల్ 22 (ప్రజావాణి ) శ్రీశైలం మండలం సున్నిపెంట కాలనీలో సెంట్రల్ లొకాలిటీ ఎలిమెంటరీ మోడల్ స్కూల్ నందు ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు అన్ని క్లాసులకు టీచర్స్, మరియు విద్యార్థులు చదువుకోవడానికి అన్ని సౌకర్యాలు ఉండటంతో విద్యార్థులను చేర్పించడానికి తల్లిదండ్రులు సుముఖత వ్యక్తం చేస్తున్నారని , సెంటర్ లొకాలిటీ ఎలిమెంటరీ మోడల్ స్కూల్ నందు క్లాస్ రూమ్ లో విద్యార్థులకు విద్యాబోధన కి ప్రభుత్వం వారు టీచర్లని నియమించడంతో పెద్ద ఎత్తున విద్యార్థులు చేర్చడానికి విద్యార్థులు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని , అంతేకాకుండా ప్రధానోపాధ్యాయురాలు ఎం అఫ్రీన్, ఉపాధ్యాయినీలుఎ. మౌనిక, మరియు పి. శివ పార్వతి వైజాగ్ క్యాంప్, కాకులు సెంటర్, తదితర ప్రాంతాలలో విద్యార్థులను వచ్చే నెల జూన్ మాసం 12 వ తేదీ పాఠశాల యందు చేరే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మాట్లాడుతుండటం హర్షణీయమని , ఉపాధ్యాయినీల సేవలు అమోఘమని, సెంట్రల్ లొకాలిటీ ఎలిమెంటరీ మోడల్ స్కూల్ ప్రభుత్వం ద్వారా అన్ని వసతులు ఉండటం, విద్యార్థులకు మంచి పోషకాహారం, గుడ్డు, చిక్కీలు విద్యార్థులకు అందిస్తూ, మంచి విద్యను అందించనుండటంతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సెంటర్ లొకాలిటీ ఎలిమెంటరీ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని సెంట్రల్ లొకాలిటీ ఎలిమెంటరీ మోడల్ స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యుడు ఎస్విఎస్ మల్లికార్జున పేర్కొన్నారు

## వైఎస్ జగన్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ

- ఇరువురి మధ్య ఆత్మీయ సమావేశం
- జగన్ కు ఫోటో ఫ్రేమ్ అందించిన చిర్రా రవీందర్ యాదవ్
- బాగుందని కితాబిచ్చిన వైఎస్ జగన్
- వచ్చే ఎన్నికల్లో భారాస నుంచి టికెట్ ఆశిస్తున్న చిర్రా
- ఈ సందర్భంగా పోటీకి సిద్ధంగా ఉండాలని వైఎస్ జగన్ సూచన
- భారాస పార్టీ కార్యక్రమాల నిర్వాహణ తీరుపై చిర్రా రవీందర్ కు ప్రశంసలు
- రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు మార్పును కోరుకుంటున్నారు -చిర్రా రవీందర్ యాదవ్
- తెలంగాణలో కేసీఆర్,ఏపీలో జగన్ దే అధికారం - చిర్రా రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి,ఏప్రిల్22(మన సమగ్ర ప్రజావాణి):-ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం,వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని భారాస సీనియర్ నాయకులు,శేరిలింగంపల్లి ఉద్యమ నేత చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందులలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కూడిన చిత్రపటాన్ని అందించారు. ఫోటో



ఫ్రేమ్ ను చూసి చాలా బాగుందని కితాబిచ్చారు.అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శేరిలింగంపల్లిలో నిర్వహిస్తున్న భారాస పార్టీ కార్యక్రమాల తీరు అద్భుతంగా ఉందని కొనియాడారు. అలాగే తన సొంత ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విధానం బాగుందని ప్రశంసలు కురిపించారు. మరోవైపు చిర్రా రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లి నుంచి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఆశిస్తుండటంతో. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా తన మద్దతు



ఉంటుందని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారని తెలిపారు.పోటీకి సిద్ధంగా ఉండాలని వైఎస్ జగన్ తెలిపారని పేర్కొన్నారు.ఇరువురి మధ్య కొద్ది సేపు ఆత్మయ సమావేశం కొనసాగగా,పలు కీలక అంశాలు చర్చించారు .అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ,రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్,ఏపీలో వైఎస్ జగన్ అధికారంలోకి రానున్నట్లుగా పేర్కొన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో విప్లవాత్మక మార్పులు జరగనున్నట్లుగా వెల్లడించారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# వందరోజుల కూలీలకు 100 రోజులైనా అందని డబ్బులు!

- మూడు నెలలుగా ఎదురుచూస్తున్న ఉపాధి హామీ కూలీలు. బి ఎస్ ఎస్ మండల అధ్యక్షులు మారపల్లి సుధాకర్



**ప్రజావాణి శాయంపేట :**మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలు గత మూడు నెలలుగా చేసిన పనులకు డబ్బులు రాక, అసలు ఎప్పుడు వస్తాయో తెలియక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను అడిగితే రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారుఈ సందర్భంగా మారపల్లి సుధాకర్ బహుజన సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మాట్లాడుతూ 100 రోజుల పని చేస్తున్న కూలీలకు సకాలంలో డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, 100 రోజుల కూలీలు ఉదయాన్నే ఐదు గంటలకు లేచి గడ్డపార, డబ్బాలు పార చేత పట్టుకొని ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎర్రటి ఎండలో పనిచేస్తూ చేతులకు కాయలు కాసేలా కష్టపడి పనిచేసి ఇంటికి బియ్యం కొనుక్కొని పోదామంటే చేసిన పనికి సమయానికి డబ్బులు అందక, ఈ పనికి వస్తే తిరిగి వేరే పని చేసే సమయం లేక చేసిన పనికి ఎప్పుడు డబ్బులు వస్తాయో తెలియక, గత మూడు నెలలుగా ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నామని ఈ సందర్భంగా అన్నారు.అదేవిధంగా పనిచేసే ప్రాంతాలలో కనీసం వాటర్ సౌకర్యం, వైద్య సౌకర్యం, కనీసం నీడ సౌకర్యం కూడా లేకుండా, ఎర్రటి ఎండలో మాడిపోతున్నామని అన్నారు, ముఖ్యంగా పనిచేసే క్రమంలో ఏదైనా గాయాలపాలైతే మా సొంత ఖర్చులతో భరించాల్సిందే తప్ప ఇక్కడ అటువంటి సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నామని తెలియజేశారు.కాబట్టి ఈ వందరోజుల పని పైనే ఆధారపడి ఉన్నాం కాబట్టి మూడు నెలలుగా డబ్బులు రాక చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి తక్షణమే మా డబ్బులను విడుదల చేసి మా ఖాతాలో వేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధైనంపెల్లి సుమన్, నడిగోట్టు వీరస్వామి, రమేష్, సునీత, సుజన, సదానందం, సారయ్య, సమ్మయ్య, సాంబయ్య, కొమురయ్య, మరియు కూలీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు 60 గజాల నుండి 75 గజాల వరకు పెంచాలి

- పెద్ద కుటుంబం ఉన్నవాళ్లకు 60 గజాల ఇల్లు ఎలా సరిపోతుంది ?



**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 22 సంగారెడ్డి జిల్లాద:** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పినటువంటి 6 గ్యారంటీల పథకాలలో ముఖ్యమైన పథకం ఇందిరమ్మ ఇల్లు ఒకటి, ఇల్లు లేనటువంటి వాళ్లకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తున్నారు. ఇంటి స్థలం ఉన్నటు వంటి వాళ్లకు ఇల్లు కట్టిస్తున్నారు. దీనికి ప్రజలు హర్షశీ వ్యక్తం చేస్తున్నారు కానీ చిన్న కుటుంబం ఉన్నవాళ్లకు 60 గజాల లోపు ఇల్లు కట్టించడం బాగానే ఉంది కానీ పెద్ద కుటుంబం ఉన్నవాళ్లకు పెద్ద సమస్యగా మారింది. దీనికి ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని 75 గజాల వరకు అనుమతి ఇప్పించవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రజల కోరుతున్నారు.అదేవిధంగా విడతలవారీగా వచ్చేటటువంటి ఇందిరమ్మ లోన్లు సమయానికి బ్యాంకు ఖాతాల్లో వేయించలని ఇంకా ఇందిరమ్మ ఇండ్లు రానటువంటి వాళ్లను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా సమస్య మా బాధ అర్థం చేసుకుంటారని కోరుతున్నాము.

# ఖర్గే వ్యాఖ్యలపై భగ్గుమన్న బీజేపీ..

- నేలకొండపల్లిలో దిష్టిబొమ్మ దహనం!





**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 22:**భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు నేలకొండపల్లి సెంటర్‌లో శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. ఈ సందర్భంగా ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. అయినప్పటికీ, పార్టీ కార్యకర్తలు తమ నిరసనను గట్టిగా వినిపిస్తూ ఖర్గే దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు హుందాతనాన్ని విస్మరించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దేశ ప్రధానిపై రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే వంటి నేతలు పదేపదే అసభ్యకరమైన మరియు పిచ్చి మాటలతో విమర్శలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇవి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకాన్ని పూర్తిగా పోగొడుతున్నాయని ఆయన హెచ్చరించారు. ప్రధాని గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, యువ మోర్చా నాయకులు తంగేళ్ల సతీష్, ఉపాధ్యక్షులు కొండా హర్షవర్ధన్, కాండబోయిన గోపి, మండల నాయకులు పిట్టల సూరిబాబు, సురేపల్లి జ్ఞాన రత్నం, ఎలిగేటి గిరి, ఎలిగేటి వెంకట్, అనిల్, మూడు రమేష్, శ్రీనివాస్, నారాయణ, గెల్లా చక్రపాణి, దారావత్ వీరునాయక్ తదితరులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.

# ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ నిరసన

- బీజేపీ నాయకులు బాధ నరేష్ డిమాండ్.



**ప్రజావాణి /ముస్తాబాద్:** ప్రధాని మోదీపై వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని బీజేపీ నాయకులు బాధ నరేష్ డిమాండ్ చేశారు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలను బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బీజేపీ నాయకులు బాధ నరేష్ మాట్లాడుతూ, తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖర్గే బీజేపీపై విమర్శలు చేస్తూ ప్రధాని మోదీని ఉద్దేశించి అనుచిత పదజాలం ఉపయోగించారని ఆరోపించారు.దేశ ప్రజల మద్దతుతో వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రిగా ఎన్నికైన నాయకుడిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. అలాగే ఇటీవల బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై కూడా ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నారు.ఖర్గే వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని దేశ ప్రజలకు, ప్రధానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా ఈ వ్యవహారంపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# తల్లిదండ్రులు లేని పిల్లలకు గ్రామస్తుల భరోసా

- రూ.54 వేల ఆర్థిక సాయం.. పోస్టల్ డిపాజిట్
- మానవత్వాన్ని చాటుకున్న చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి





**చెన్నారావుపేట ఏప్రిల్ 22 (ప్రజావాణి)** విపత్కర పరిస్థితుల్లో తోటివారిని ఆదుకోవడంలో తాము ఎప్పుడూ ముందే ఉంటామని వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామస్తులు మరోసారి నిరూపించారు. అమ్మానాన్నలను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఇద్దరు ఆడపిల్లలకు అండగా నిలిచి, ఊరంతా ఒకే కుటుంబమై మానవత్వాన్ని చాటుకున్నారు.?గ్రామానికి చెందిన కుక్కల రాజు ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. ఆయన భార్య సరిత కొన్నేళ్ల క్రితమే మృతి చెందారు. వీరి మరణంతో ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న కుమార్తెలు రమ్య, సింధు ఒక్కసారిగా అనాథలయ్యారు. అమ్మానాన్న లేని లోటు, భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్న ఆ చిన్నారుల దీనస్థితిని చూసి గ్రామస్తుల మనసు ద్రవించింది.?ఈ విషయాన్ని గమనించిన ఉప్పరపల్లి గ్రామ ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయదారుల సంఘం సభ్యులు కుక్కల కుమార్, పరికి మధుకర్ వెంటనే గ్రూప్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లారు. పిల్లల చదువు ఆగిపోకూడదన్న సంకల్పంతో దాతల నుంచి సాయాన్ని కోరారు. స్పందించిన 57 మంది దాతల సహకారంతో మొత్తం రూ. 54,000 వేల రూపాయలు సేకరించారు. ఈ మొత్తాన్ని రమ్య, సింధుల విద్యా అవసరాల కోసం పోస్టల్ శాఖలో డిపాజిట్ చేస్తున్నట్లు ప్రభుత్వ ఉపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు.సమాచారం తెలియగానే స్పందించి సాయం అందించిన ఉప్పరపల్లి హైస్కూల్, అమీనాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఆటో యూనియన్ సభ్యులు చేసిన సేవలు ఉప్పరపల్లి చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శం కావాలని ఊడుగుల శ్రీనివాస్ (కేర్ హాస్పిటల్ యజమాని) మహమ్మద్ షరీఫ్, మరియు పరికి మధుకర్ అన్నారు.?తమకు కొండంత అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ రమ్య, సింధు భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ఊడుగుల శ్రీనివాస్, మహమ్మద్ షరీఫ్, కుక్కల చేరాలు, పరికి మధుకర్, రుద్ర రాజు, మెరుగు హరి, కుక్కల కుమార్, వార్డు మెంబర్ కుక్కల మమత సాంబరాజు,అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు చిలువేరు మహేందర్, చౌదారపు రవి, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొని పిల్లలకు ధైర్యాన్ని ఇచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 22** గరిడేపల్లి మండలం లోని కల్మలచెరువు గ్రామపంచాయతీ పరిధిలోగల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కల్మలచెరువు లో బడిబాట కార్యక్రమం నిర్వహించనైనది ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల వద్దకు వెళ్లి పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరినారు ఈ కార్యక్రమంలో గామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను గ్రామ ఉపసర్పంచ్ కందుకూరు కృష్ణారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడమర్తి వీరబాబు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తొగర్ వెంకటేశ్వర్లు, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎన్ జగన్, , సిహెచ్ విజయ కుమారి,బి నాగయ్య , బి సైదిరెడ్డి,సిహెచ్ జ్యోతి, గుండు ఎల్లయ్య, గుండు విజయలక్ష్మి గ్రామ పెద్దలు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలిపిన గుంజపడుగు మత్స్యకారులు.



**గుంజపడుగు. మన ప్రజావాణి.** మంథని మండలం గుంజపడుగు గోదావరి నది లైసెన్స్ మత్స్యకారులు ఇరిగేషన్ అధికారిపై మరియు పంప్ హౌస్ లో చేపలు పట్టుకోవడానికి అనుమతి కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయగా అందులో భాగంగా ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గారి సమక్షంలో విచారణకు ఆదేశించగా హాజరైన పంప్ హౌస్ ఇరిగేషన్ A E. DE. మరియు మత్యకారులు అనంతరం జిల్లా ఫిషరీస్ డి ఎఫ్ ఓ గారిని గుంజపడుగు పంప్ హౌస్ కి వెళ్లి ఫీల్డ్ విజిట్ చేసి సాయంత్రం లోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించగా హుటా హుటానా గుంజపడుగు పంప్ హౌస్ కు చేరుకొని ఇరిగేషన్ మరియు మత్స్యకారుల సమక్షంలో సమీక్ష చేసిన జిల్లా మత్స్య శాఖ అధికారి మత్స్యకారులఅభ్యర్థనను స్పందించి వెంటనే విచారణ చేపట్టిన కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ మబ్బు శంకర్ సదానందం శ్రీకాంత్ కృష్ణ శంకర్ పాల్గొన్నారు

# శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా ఆదర్శంగా ఖమ్మం నిలిచేలా చర్యలు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**విస్తృత రోడ్లు, 24 గంటల త్రాగునీరు, విద్యుత్ తో, శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా ఆదర్శంగా ఖమ్మం నిలిచేలా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.బుధవారం ఖమ్మం నగర కార్పొరేషన్ ఆర్టీఓ కార్యాలయం వద్ద కోటి 46 లక్షల రూపాయల వ్యయంతో ఆర్టీఓ ఆఫీస్ నుంచి బైపాస్ రోడ్డు వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు, విజయనగర కాలనీలో 50.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని విస్తృత రహదారులు, 24 గంటల తాగునీటి సరఫరా, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. శాంతియుత వాతావరణంతో పాటు పరిశుభ్రమైన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలు ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి దేవుడు తగిన శక్తి ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. త్వరలో ఖమ్మంకు రింగ్ రోడ్ ఏర్పాటు కానుందని, ట్రాఫిక్ సమస్యలు త్వరలో పరిష్కార మవుతాయని పేర్కొన్నారు.నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మీ పిల్లలు స్విమ్మింగ్ కి వెళ్తున్నారా జాగ్రత్త మరి

- మీ యొక్క పిల్లలపై తల్లీ, దండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టండి
- ఈత సరదా విషాదంగా మారకూడదు
- బెజ్జంకి ఎస్సై సౌజన్య





**బెజ్జంకి,ఏప్రిల్ 22 (ప్రజావాణి):**వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు, యువకులు చెరువులు, వాగులు వద్ద ఈతకు వెళ్లే సందర్భాలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బెజ్జంకి ఎస్సై సౌజన్య సూచించారు.సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని రేగులపల్లి గ్రామం చెరువు పరిసర ప్రాంతంలో, అలాగే పలు గ్రామాలలోని వాగులు, చెరువుల వద్ద హెచ్చరిక బోర్డులు(ఫ్లెక్సీ లు )ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ఈత రాని వారు చెరువులు, బావులు వంటి ప్రమాదకర ప్రాంతాలకు ఒంటరిగా వెళ్లకూడదని, ఈత నేర్చుకునే వారు తప్పనిసరిగా తల్లిదండ్రుల పర్యవేక్షణలో నేర్చుకోవాలని పేర్కొన్నారు.వేసవి కాలంలో నిర్లక్ష్యం వల్ల నీటిలో మునిగి ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉన్నందున తల్లిదండ్రులు పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని,, ప్రజల సహకారంతోనే ఇటువంటి ప్రమాదాలను నివారించవచ్చని,ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎ ఎస్సై ఓదయ్య, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి,బెజ్జంకి పోలీసులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనికి కొబ్బరికాయ కొట్టి మొదలుపెట్టిన గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు

**మంథని. మన ప్రజావాణి.** మంథని మండలంలోని సూరయ్య పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మేరీ మీడియా స్కూల్ ఎదుట సైట్ డ్రైనేజీకి పని ప్రారంభానికి ముందు కొబ్బరికాయ కొట్టి పని మొదలుపెట్టిన గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూరాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు సహకారంతో గ్రామంలో అభివృద్ధి చేయాలని సంకల్పంతో డి ఎం ఎఫ్ టి నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని గ్రామ ప్రజలకు తెలిపినారు సూరయ్య పల్లె గ్రామం అంటే అభివృద్ధికి చిరునగా తీర్చిదిద్దుతామని ప్రజలకు హామీ ఇచ్చినారు అభివృద్ధి లక్ష్యంగా గ్రామ సర్పంచ్ ఉండాలని పిలుపునిచ్చారు శ్రీనుబాబు ప్రత్యేక దృష్టి పై సురయ్య పల్లిపై అభివృద్ధిపై ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్ వార్డు సభ్యులు జంజర్ల అమ రేందర్ బానమ్మ క్రాంతి సందీప్ శ్రావణ్ రాజు లింగయ్య మల్లేష్ సురేష్ లు పాల్గొన్నారు



గురువారం, ఏప్రిల్ 23, 2026

మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# గ్రామీణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి అవసరం: గఫూర్





**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 22** గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిప్యూటీ ఎంపీడీవో గఫూర్ సూచించారు. మండలంలోని ఆమెనిగుంట పంచాయితీ, సింగిరిగుంట, పందిళ్ళపల్లి తదితర గ్రామాల్లో బుధవారం ఉదయం నిర్వహించిన చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఆయన స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ, గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. హరిత రాయబారులు ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి సమీపంలోని ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. అక్కడ సేంద్రియ ఎరువుల తయారీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఇంటికి చేరుకుని చెత్త సేకరణను పూర్తిస్థాయిలో నిర్వహించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించాలని ఆయన కోరారు. గ్రామాల అభివృద్ధికి పారిశుధ్యం కీలకమని, ప్రజల సహకారం తప్పనిసరిగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పీడీఓలు మోహన్, అమరనాథ్, హరిత రాయబారులు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**ముస్తాబాద్ /ప్రజావాణి** ముస్తాబాద్ మండలం ఆవునూరు ప్రాథమిక పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులను విద్యా తదుపరి దశకు పంపించే సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు స్వామి గౌడ్ అధ్యక్షత వహించి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క దాసరి రవి, ఉప సర్పంచ్ నక్కల రాజు, వార్డ్ మెంబర్ నేరెళ్ల స్వామి, మాజీ జెడ్పీటీసీ గుండం నరసయ్య, ఏఎంసీ చైర్మన్ జక్కుల పద్మ పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు ప్రదర్శించి అందరినీ అలరించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని,తల్లిదండ్రులు పిల్లల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వికారాబాద్ లో ఆర్టీసీ కార్మికుల సమ్మెబాట

- బస్సులు బంద్ - ప్రయాణికుల తీవ్ర ఇక్కట్లు
- ఆర్టీసీ డిపోలో ఎక్కడికి అక్కడే నిలిచిపోయిన బస్సులు





**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 22:**వికారాబాద్ వ్యాప్తంగా టీజీఎస్ ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. సమస్యలు పరిష్కరించాలంటూ ప్రభుత్వంతో (మంగళవారం) జరిగిన చర్చలు విఫలం కావడంతో అర్ధరాత్రి నుంచే బస్సులను నిలిపివేశారు కార్మికులు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాల్సిందే అంటూ ఆర్టీసీ జేఏసీ సమ్మె సైరన్ మోగించింది. దీంతో బస్సులన్నీ డిపోలకే పరిమితం అయ్యాయి.వికారాబాద్ జిల్లా వికారాబాద్ పట్టణ కేంద్రంలో ఆర్టీసీ డిపోలో బస్సులను పూర్తిగా నిలిపివేశారు.కార్మికులు సమస్యలను ముగించి డిపోలో తెల్లవారుజామునుండే బంద్ పాటించారు. ముందస్తు చర్యగా పోలీసులు డిపోలో మోహరించారు.ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో ప్రజలు వికారాబాద్ లో ఉదయం నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు,ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కాగా, ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన 32 హామీలను నెరవేర్చాలని ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టారు..

# రైల్వే స్టేషన్ సమస్యలపై డీఆర్ఎం కు వినతిపత్రం

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో



**మందమర్రి, (మన ప్రజావాణి) ఏప్రిల్ 22:**మందమర్రి పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్‌లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, డిసిసి సెక్రటరీ ఆకారం రమేష్ నేతృత్వంలో రైల్వే డిఆర్ఎం గోపాలకృష్ణన్ కి వినతిపత్రం అందజేశారు.రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు వినతిపత్రంలో కోరారు. రామగిరి, సింగరేణి రైళ్లను మందమర్రి రైల్వేస్టేషన్ లో ఆగేవిధంగా పునరుద్ధరించాలని, టికెట్ బుకింగ్ కౌంటర్ రెండువైపులా ఏర్పాటు చేయాలని, రైల్వే స్టేషన్లో నెలకొన్న వివిధ సమస్యలను త్వరగా పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్, బండి శంకర్, యువజన కాంగ్రెస్ నాయకులు మాయ తిరుపతి, కత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ఫలితాలు ప్రజలకు చూపాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ఫలితాలు ప్రజలకు చూపాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.పౌర సరఫరాలు, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, పంటల కొనుగోలు, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రగతి, ఖమ్మం నగర కార్పొరేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పంటల కొనుగోళ్లు, నగర అభివృద్ధి పనులను ఎటువంటి ఆటంకాలు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ మొదటి వారానికి బైపాస్ నుంచి కేబుల్ బ్రిడ్జ్ వరకు మున్నేరు రిటైనింగ్ వాల్ ఎడమ, కుడి వైపుల పనులు పూర్తవ్వాలని, చిన్న గ్యాప్ కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఖమ్మం నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా ఇండోర్ స్టేడియం, క్రికెట్ స్టేడియం, క్రీడాకారుల వసతి గృహాలు, అతిథి గృహం, కన్వెన్షన్ హాల్ వంటి సదుపాయాలతో 20 ఎకరాల్లో 92 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కనీసం 50 శాతం కేంద్ర నిధులు సమీకరించేలా చర్యలు తీసుకోవాలని, 200 మంది క్రీడాకారులకు వసతి కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.సింథటిక్ రన్నింగ్ ట్రాక్ అత్యున్నత నాణ్యతతో నిర్మించబడిందని, దానికి సరైన నిర్వహణ, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి త్వరలోనే క్రీడా కార్యక్రమాలు ప్రారంభించా లని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడా పోటీలు నిర్వహించి ఘనంగా ప్రారంభోత్సవం చేయాలని తెలిపారు.వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో రోడ్ డివైడర్ అధిక స్థలం ఆక్రమిస్తోందని, భవిష్యత్తులో మార్పులు చేయాలని, ఆకర్షణీయమైన మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. ధంసలాపురం ఎస్టీపీ స్థలాన్ని మూడు రోజుల్లో అప్పగించి, వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.ఖమ్మం ఖిల్లాకు రోప్‌వే నిర్మాణంలో వర్షాల వల్ల పనులు ఆగకుండా అవసరమైన పనులు వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని, ఈ నెలలో బేస్‌మెంట్ పనులు పూర్తి చేయాలని సూచించారు. మార్కెట్ అభివృద్ధి పనులు, పంటల కొనుగోళ్లు సమాంతరంగా జరగాలని, మార్కెట్ కాంపౌండ్ వాల్, మిగిలిన షెడ్లు ఈ నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు.

మార్కెట్‌లో నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సోలార్ పవర్ వినియోగంపై ప్రణాళికలు సిద్ధం చేసి విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, విక్రయం అంశాలపై నివేదిక సమర్పించాలని సూచించారు. వరదల సమయంలో మార్కెట్‌లో నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంటల కొనుగోళ్లపై మంత్రి మాట్లాడుతూఏ కేంద్రంలోనూ గన్నీ బ్యాగుల కొరత రాకూడదని, అవసరమైన చోట అదనపు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, పీఏసీఎస్‌లలో డిమాండ్ మేరకు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిల్వ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వరి కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదని, ఇతర జిల్లాలతో సమన్వయం చేసుకుని వరి తరలింపులు చేపట్టాలని సూచించారు. జీపీఎస్ ట్రాకింగ్ ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ పెంచి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, 4 లక్షల 34 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉండగా 2.17 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు 39 వేల టన్నులు కొనుగోలు చేశామని చెప్పారు. జిల్లాలో 72 వేల టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని తెలిపారు. 2,37,500 మెట్రిక్ టన్నుల వరి కొనుగోళ్లకు 308 కేంద్రాలు ప్రతిపాదించగా, 240 కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. 45 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయని వివరించారు.టీయూఎఫ్ఐడీసీ క్రింద 66 పనులు మంజూరు కాగా 63 పూర్తయ్యాయని, మిగిలిన 3 పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. సింథటిక్ ట్రాక్‌ను 5 లేయర్లతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించామని చెప్పారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో రోడ్డు, డివైడర్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ధంసలాపురం ఎస్టీపీ స్థలాన్ని మూడు రోజుల్లో అప్పగించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మార్కెట్ అభివృద్ధి పనులు జూలై చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మే నెలలో వేగంగా పనులు కొనసాగిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు..

- ప్రజల శ్రేయస్సే లక్ష్యం, ప్రజాప్రతినిధులు సేవాభావంతో పనిచేయాలి
- వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు..
- ఇల్లందు పర్యటనలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 22):** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం రోజు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఏ పీవో రాహుల్ తదితరులు పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా మంత్రి ఇల్లందు 10వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తడికమల్ల భాగ్యమ్మ, కోడిమల్ల లక్ష్మి గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, పూజలు నిర్వహించి లబ్ధిదారులతో కలిసి గృహాలను ప్రారంభించారు. అనంతరం ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన చైర్‌పర్సన్ గది ప్రారంభించి, చైర్‌పర్సన్ కిరణ్ మిత్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఆపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇల్లందు పట్టణ అభివృద్ధికి ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని అన్నారు. ఇల్లందు అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం, త్వరలో రెండు విడతల్లో నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు ప్రతిరోజూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలతో నిత్యం సంబంధం పెంచుకుంటూ ఉదయం, సాయంత్రం సమయం కేటాయిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం పని చేస్తుందని, ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని మంత్రి కోరారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు అనుభవం లేదని భావించకుండా అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ మంత్రి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 200 నుంచి 700 ఓట్ల మెజారిటీతో గెలుపొందారున్నారు. కొత్తగా వార్డు కౌన్సిలర్లు ప్రతి వార్డులో సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో పారిశుద్ధ్యం, లైటింగ్, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. వేసవిలో నీటి సమస్యలు లేకుండా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖ ఫీడింగ్ రవీందర్ నాథ్, తాసిల్దార్ ఎంపీడీవో ధన్సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఎకరాల మొక్కజొన్న దగ్ధం

- రూ. 2 లక్షల రూపాయలు నష్టం
- కన్నీరుమున్నీరవుతున్న రైతు భాషమియా..
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు





**చెన్నారావుపేట ఏప్రిల్ 22 (ప్రజావాణి)**చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ రైతుకు తీరని నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన రైతు ఎండి. భాషమియా తనకున్న రెండు ఎకరాల భూమిలో మొక్కజొన్న సాగు చేశారు. పంట చేతికి వచ్చే తరుణంలో బుధవారం ప్రమాదవశాత్తు పొలం పైనుంచి వెళ్తున్న విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలి నిప్పురవ్వలు ఎగిసిపడ్డాయి.?దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి మొక్కజొన్న తోట వ్యాపించాయి. మంటలను గమనించిన చుట్టుపక్కల రైతులు వెంటనే స్పందించి వాటిని ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే సుమారు రెండు ఎకరాల పంట పూర్తిగా కాలి బూడిదైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ. 2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు కన్నీరుమున్నీరవుతున్నారు.పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను (లూజ్ లైన్స్) సరిచేయాలని ఎన్నిసార్లు కోరినా అధికారులు పట్టించుకోలేదని, వారి నిర్లక్ష్యం వల్లే తనకు ఈ గతి పట్టిందని రైతు భాషమియా ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి సాగు చేసిన పంట కళ్లముందే కాలిపోవడంతో తన కుటుంబం రోడ్డున పడిందని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# ధోనీ రాకతో సీఎస్‌కే దశ మారుతుందా..?



ఐపీఎల్ 2026 సీజన్ మొదలైె అప్పుడే చెన్నై సూపర్ కింగ్స్ 6 మ్యాచ్‌లు ఆడేసింది. కానీ కోట్లాది మంది అభిమానులు ఎదురుచూస్తున్న ఆ ఒక్క రూపం మాత్రం ఇంకా మైదానంలో కనిపించలేదు. తనే.. మన తలా ఎంఎస్ ధోనీ. అయితే, ముంబై ఇండియన్స్‌తో జరగబోయే కీలక పోరుకు ముందు ధోనీ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ ఒకటి బయటకు వచ్చింది. ధోనీ రీఎంట్రీ పై క్లారిటీ వచ్చేసింది. సాధారణంగా అయితే ఎంఎస్ ధోనీ నెట్స్‌లో వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేయడం చాలా అరుదు. ఆయన ఎక్కువగా బ్యాటింగ్ లేదా సరదాగా బౌలింగ్ చేస్తూ కనిపిస్తారు. కానీ, ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు ధోనీ వికెట్ కీపింగ్ గ్లోవ్స్ ధరించి ప్రాక్టీస్ చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముంబై మాజీ ప్లేయర్ ఆదిత్య తారే దీని మీద స్పందిస్తూ.. "నేను ధోనీని నెట్స్‌లో కీపింగ్ చేయడం ఎప్పుడూ చూడలేదు. ఇది నిజంగా షాకింగ్. బహుశా ఆయన తన మ్యాచ్ ఫిట్‌నెస్‌ను పరీక్షించుకుంటున్నట్లు ఉన్నారు." అని పేర్కొన్నారు. ఇది సీఎస్‌కే శిబిరంలో గుడ్ సిగ్నల్స్ పంపుతోంది. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే ధోనీ కాఫ్ ఇంజూరీ (పిక్క గాయం) బారిన పడ్డారు. దీనివల్ల సీజన్ లో మొదటి 6 మ్యాచ్‌లకు ఆయన దూరమయ్యారు. ధోనీ లేకపోవడం వల్ల చెన్నై జట్టు 6 మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచి, నాలుగింటిలో ఓడిపోయింది. జట్టులో గేమ్ అవేర్‌నెస్ లోపించిందని, క్లిష్ట సమయాల్లో ధోనీ వంటి సీనియర్ అవసరం ఎంతైనా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పుడు ఆయన ప్రాక్టీస్ మొదలుపెట్టడంతో, ఏప్రిల్ 23న ముంబైతో జరిగే మ్యాచ్‌లో ఆయన బరిలోకి దిగడం ఖాయమనిపిస్తోంది. గడిచిన రెండు సీజన్లలో ధోనీ లోయర్ ఆర్డర్ (నంబర్ 7 లేదా 8)లో వచ్చి మెరుపులు మెరిపించారు. 2024 ఐపీఎల్‌లో 161 పరుగులు చేసిన ఆయన, 2025 సీజన్‌లో 14 మ్యాచ్‌లలో 196 పరుగులు సాధించారు. స్ట్రైక్ రేట్ విషయంలో యువకుల కంటే బెటర్ గా ఉండటం ఆయన ప్రత్యేకత. ఈ ఏడాది కూడా అదే దూకుడును కొనసాగించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ముఖ్యంగా ముంబై ఇండియన్స్‌పై ధోనీకి మంచి రికార్డు ఉండటం ప్లస్ పాయింట్.ఐపీఎల్‌లో ముంబై, చెన్నై మ్యాచ్ అంటేనే ఒక ఎల్ క్లాసికో. ఇరు జట్లు చెరో ఐదుసార్లు టైటిల్ గెలిచాయి. ప్రస్తుత పాయింట్ల పట్టికలో చెన్నై వెనుకబడి ఉన్న తరుణంలో, ధోనీ రాక జట్టులో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో ధోనీ సలహాలు జట్టుకు కొండంత బలాన్ని ఇస్తాయి. రేపటి మ్యాచ్‌లో ధోనీ టాస్ సమయానికి జట్టులో ఉంటారా లేదా అన్నదే ఇప్పుడు బిలియన్ డాలర్ల ప్రశ్న.

# యువ పేసర్‌కు హగ్ ఇచ్చిన కావ్య మారన్




సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్, ఆ జట్టు యువ పేసర్ ప్రఫుల్ హింగేకు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ప్రఫుల్ హింగేను కావ్య మారన్ హగ్ చేసుకున్నట్లుగా ఉన్న ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమైంది. అరంగేట్ర మ్యాచ్‌లోనే ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే ప్రఫుల్ హింగే మూడు వికెట్లు తీసి ఈ ఫీట్ సాధించిన తొలి బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన ప్రఫుల్ హింగే.. 4 వికెట్లతో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో తన రెండో మ్యాచ్‌లో వికెట్ తీయకపోయినా.. ఆఖరి ఓవర్‌లో కట్టడిగా బౌలింగ్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. టీమ్ కాంబినేషన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో గత మ్యాచ్‌కు ప్రఫుల్ హింగే బెంచ్‌కే పరిమితమయ్యాడు. అయితే ఈ యువ పేసర్ ప్రదర్శనకు ఫిదా అయిన కావ్య మారన్.. ఈ కుర్రాడిని హగ్ చేసుకున్నట్లు కొందరు ఆకతాయిలు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఫేక్ వీడియోను సృష్టించారు. ఈ వీడియోలో ప్రఫుల్ హింగేతో పాటు మరో యువ పేసర్ సాకిబ్ హుస్సేన్‌ను కావ్య మారన్ ప్రత్యేకంగా అభినందించినట్లు ఉంది. అయితే ఈ వీడియోను చూస్తేనే ఇది ఏఐతో తయారు చేసిందనే విషయం స్పష్టంగా అర్థమవుతుంది. అయితే ఇది తెలియని కొందరు అభిమానులు నిజమేనని భావించి.. వైరల్ చేస్తున్నారు. 'కుర్రాళ్ల ప్రతిభకు ఫిదా అయిన కావ్య మారన్ వారిని హగ్ చేసుకొని ప్రశంసించింది. ఆమె హగ్‌తో కుర్రాళ్లు సంతోషానికి గురయ్యారు.'

అనే క్యాప్షన్స్ రాసుకొస్తున్నారు. అయితే ఈ వీడియోలో ఎలాంటి నిజం లేదు.కావ్య మారన్ ఎప్పుడూ మైదానంలోకి రారు. ఆటగాళ్లతో కూడా చాలా తక్కువగా మాట్లాడుతారు. ఐపీఎల్ 2024 ఫైనల్ ఓటమి అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్ డ్రెస్సింగ్ రూమ్‌లోకి కావ్య మారన్ తొలిసారి వచ్చారు. ఓటమి బాధలో ఉన్న ఆటగాళ్లను ఓదార్చారు. అంతే తప్పా ఎప్పుడూ ఆమె మైదానంలో అడుగుపెట్టలేదు. గ్యాలరీలోనే సందడి చేసి అక్కడి నుంచే వెళ్లిపోతారు. కావ్యమారన్‌పై డీప్ ఫేక్ వీడియోలు సృష్టించడం ఇదే తొలిసారి కాదు. గతంలో జై షా, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌లతో సన్నిహితంగా ఉన్నట్లు ఫేక్ వీడియోలను సృష్టించి వైరల్ చేశారు.

# సోదరుడితో విభేదాలపై కృనాల్ రియాక్షన్



ఐపీఎల్‌లో పాండ్య బ్రదర్స్ (కృనాల్- హార్దిక్) సందడి అంతా ఇంతా కాదు. ఈ సోదరులు ఇద్దరు తమ ప్రదర్శనతో ఈ లీగ్‌లో ఉత్తమ ప్లేయర్లుగా ఎదిగారు. కెరీర్ తొలినాళ్లలో ఈ ఇద్దరూ ముంబయి ఇండియన్స్‌కే ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత ఒక్కరు ఒక్కో టీమ్‌కు ఆడుతున్నారు. అయితే ప్రత్యర్థులుగా బరిలోకి దిగినప్పటికీ పాండ్య బ్రదర్స్ స్పోర్ట్స్ స్పిరిట్ మెచ్చుకునేలా ఉంటుంది. మైదానం బయట కూడా వీళ్లద్దరూ ఇంకా ప్రేమగా ఉండేవారు. అయితే ఈ ఇద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు ఇటీవల ప్రచారం సాగుతోంది. మరోవైపు, కొంతకాలంగా ఈ ఇద్దరూ మునుపటిలా క్లోజ్‌గా కూడా ఉండడం లేదు. కొన్ని నెలలుగా ఒకే ఫ్రేమ్‌లో పాండ్య బ్రదర్స్ అసలు కనిపించింది లేదు. కనీసం సోషల్ మీడియాలోనైనా ఒకరినొకరు పలకరించుకున్నదీ లేదు. అయితే రీసెంట్‌గా ముంబయి ఇండియన్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో కృనాల్ ఆర్సీబీకి, హార్దిక్ ముంబయికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఈ ఇద్దరు ఎదురుపడ్డప్పుడు మాట్లాడుకుంటారేమో అని అభిమానులు ఎదురుచూశారు. కెమెరాలు కూడా వీళ్లిద్దర్నీ ఫోకస్ చేశాయి. కానీ మ్యాచ్ సందర్భంగా ఎదురుపడినప్పటికీ పాండ్య బ్రదర్ ఒకరితో ఒకరు మాట్లాడుకోలేదు. దీంతో అన్నదమ్ముళ్ల మధ్య విభేదాలు నిజమేనని అంతా అనుకుంటున్నారు! అయితే తమ సోదరుల మధ్య అంతా సవ్యంగా లేదన్న వార్తలపై కృనాల్ స్పష్టతనిచ్చాడు. తాజాగా అతడు ఆర్సీబీ ఇన్‌సైడర్స్ మిస్టర్ నాగ్స్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఇందులో 'గతేడాది నువ్వు నా షోకు రాలేదు. అప్పుడు నేను ఫోన్ చేస్తే నువ్వు ఫ్యామిలో బిజీగా ఉన్నానని చెప్పావు. అంటే ఆర్సీబీ నీ ఫ్యామిలీ కాదా' అని అడిగాడు. దీనికి కృనాల్ 'ఆర్సీబీ కూడా నా ఫ్యామిలీనే. నేను చెప్పాను కానీ నువ్వు సరిగ్గా విననట్లు ఉన్నావు. అయితే ఇంట్లో అనేకమంది ఫ్యామిలీ మెంబర్స్ ఉంటారు. కానీ ఒక్కోసారి ఒకరిని మిస్ అవుతాము' అని అన్నాడు. దీనికి నాగ్స్ వెంటనే 'మీ సోదరుడి లాగానే' అని అన్నాడు. దీనికి కృనాల్ నవ్వేశాడు. ఈ క్రమంలోనే తమ బ్రదర్స్ మధ్య అంతా సవ్యంగానే ఉందా అని కృనాల్‌ను నాగ్స్ అడిగాడు. "మీ ఇద్దరి మధ్య అంతా బాగానే ఉందా లేదా ఏమైనా గొడవలు జరుగుతున్నాయా" అని అడగ్గా, కృనాల్ ఒక్కసారిగా నవ్వేశాడు. అప్పుడు హోస్ట్ "కేన్, అండర్‌టేకర్ కూడా కొన్నిసార్లు గొడవ పడతారు అది కామనే" (రెజ్లర్లను ఉద్దేశించి) అని వ్యాఖ్యానించాడు. దీనికి "అంతా బాగానే ఉంది" అని కృనాల్ నవ్వుతూ బదులిచ్చాడు. దీంతో అన్మదమ్ముళ్ల మధ్య గొడవలు అన్న ప్రచారానికి ఫుల్ స్టాప్ పడినట్లే అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# ఇషాన్ కిషన్‌నే కెప్టెన్‌గా కొనసాగించాలి

## టీమిండియా మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్



పాట్ కమిన్స్ వచ్చినా ఇషాన్ కిషన్‌నే కెప్టెన్‌గా కొనసాగించాలని సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్‌కు టీమిండియా మాజీ క్రికెటర్లు హర్భజన్ సింగ్, సంజయ్ బంగర్ సూచించారు. ఇషాన్ సారథ్యంలో జట్టు అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తుందని, ఆ మూమెంటమ్‌ను దెబ్బతీయవద్దని కోరారు. వెన్ను గాయంతో పాట్ కమిన్స్ ఐపీఎల్ ఫస్టాఫ్ మ్యాచ్‌లకు దూరమైన సంగతి తెలిసిందే. గాయం నుంచి కోలుకున్న కమిన్స్.. జట్టుతో కలిసాడు. శనివారం రాజస్థాన్ రాయల్స్‌తో జైపూర్ వేదికగా జరిగే తమ తదుపరి మ్యాచ్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. కమిన్స్ రాకతో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్సీ మార్పు జరుగుతుందా లేదా అనే సస్పెన్స్ నెలకొంది. ఈ వ్యవహారంపై జియో హాట్‌స్టార్ షోలో హర్భజన్ సింగ్, టీమిండియా మాజీ కోచ్ సంజయ్ బంగర్ మాట్లాడారు. ఈ ఇద్దరూ ఇషన్ కిషన్‌నే సారథిగా కొనసాగించాలని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్‌కు సూచించారు. 'పాట్ కమిన్స్ తిరిగి వచ్చినా సరే.. ఇషాన్ కిషనే సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా కొనసాగించాలి. ఈ నిర్ణయం చర్చనీయాంశం కావచ్చు. కానీ జట్టు ఒక యువ నాయకుడికి మద్దతు ఇచ్చినప్పుడు.. అతనితోనే ముందుకు సాగాలి.బౌలర్లు, ఇతర ఆటగాళ్లు ఇషాన్ కిషన్‌తో మంచి సమన్వయాన్ని పెంచుకున్నాడు. ఇషాన్ కిషన్‌ను కెప్టెన్‌గా కొనసాగించడం వల్ల సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రయోజనం చేకూరుతుంది.'అని హర్భజన్ సింగ్ అభిప్రాయపడ్డాడు.కెప్టెన్ ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడని, కమిన్స్ రాకతో అతన్ని పక్కనపెడితే టీమ్ మూమెంటమ్ దెబ్బతింటుందని సంజయ్ బంగర్ హెచ్చరించాడు. 'సారథిగా ఇషాన్ కిషన్ తన బౌలర్లను సమర్థవంతంగా ఉపయోగించకుంటున్నాడు. ఏ బ్యాటర్ మీద ఏ బౌలర్‌ను ఉపయోగించాలనే విషయంలో అతనికి స్పష్టమైన అవగాహన ఉంది. ఇది అతను ఆటను ఎంత బాగా నియంత్రిస్తున్నాడో చెప్పడానికి ఒక నిదర్శనం.తీవ్ర ఒత్తిడిలో కూడా ఇషాన్ కిషన్ ఎలాంటి గందరగోళానికి గురికాకుండా.. తొందరపడకుండా మైదానంలో సరైన నిర్ణయాలు తీసుకుంటున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో స్పిన్నర్లను ఉపయోగించిన తీరు అద్భుతం. పాట్ కమిన్స్ ఇప్పుడిప్పుడే గాయం నుంచి కోలుకున్నాడు. అతను ఏ మేరకు రాణిస్తాడో చెప్పలేం. సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ కూడా ఇషాన్ కిషన్‌నే కొనసాగించాలనే యోచనలో ఉండవచ్చు.'అని సంజయ్ బంగర్ అభిప్రాయపడ్డాడు. మెజార్టీ అభిమానులు కూడా ఇషాన్ కిషన్‌నే కెప్టెన్‌గా కొనసాగించాలని కోరుకుంటున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ జోరు మీద ఉంది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో గెలిచి పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానంలో కొనసాగుతోంది.

# దిల్షాన్ మదుశంక ఐపీఎల్ అరంగేట్రం



సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతూ దిల్షాన్ మదుశంక మంగళవారం (ఏప్రిల్ 21న) ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. అతను తన దేశం శ్రీలంకకు చెందిన పథుమ్ నిస్సంకను అవుట్ చేయడం ద్వారా తన మొదటి ×ఐపీఎల్ వికెట్‌ను సాధించాడు. మదుశంక 4 ఓవర్లలో 36 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీశాడు. 2023లో భారత్‌తో జరిగిన ఒక మ్యాచ్‌లో ఏకంగా 5 వికెట్లు పడగొట్టాడు. అందులో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వికెట్లు కూడా ఉన్నాయి.దిల్షాన్ మదుశంకను సన్‌రైజర్స్ హైదరాబాద్ నేరుగా వేలంలో కొనుగోలు చేయలేదు. కానీ అతను రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా జట్టులోకి వచ్చాడు. విదేశీ ఆటగాడు బ్రైడన్ కార్స్ స్థానంలో రూ. 75 లక్షల మొత్తంతో మదుశంక సన్‌రైజర్స్ లో చేరాడు. అంతకుముందు అంతర్జాతీయ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన కారణంగా ముంబై ఇండియన్స్ గతంలో కొనుగోలు చేసింది. 2024లో ముంబై మదుశంకను రూ. 4.60 కోట్లకు కొనుగోలు చేసింది. గాయం కారణంగా మదుశంక ఆ ఏడాది ఐపీఎల్ అరంగేట్రం చేయకుండానే తప్పుకున్నాడు. దిల్షాన్ మదుశంక ( 2000 జనవరి 18న శ్రీలంకలోని హంబన్‌తోట నగరంలో జన్మించాడు. లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ అయిన మదుశంక శ్రీలంక జట్టు తరపున 2022లో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. మదుశంక 2022లో తన మొదటి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ సైతం ఆడాడు. 2023 జనవరి 10న వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం లభించింది. అతని మొదటి మ్యాచ్ టీమ్ ఇండియాతో జరిగింది. ఇందులో ఒక వికెట్ తీశాడు. అయితే ఇప్పటి వరకు మదుశంక అత్యుత్తమ స్పెల్ భారత్‌పైనే నమోదైంది. లంక పేసర్ దిల్షాన్ మదుశంక 28 వన్డే అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఒకసారి ఐదు వికెట్ల ఘనత సాధించాడు. అతని ఈ స్పెల్ భారత్‌తోనే టీమిండియాపై జరిగింది. 2023 నవంబర్ 2న వాంఖడేలో జరిగిన ఈ మ్యాచ్‌లో లంక పేసర్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ తో పాటు శ్రేయస్ అయ్యర్ వంటి దిగ్గజ బ్యాటర్లను అవుట్ చేసి 5 వికెట్ల హాల్ సాధించాడు. ఈ ఐదుగురు మ్యాచ్ విన్నర్లు కావడంతో మదుశంకతో మంచి గుర్తింపు లభించింది. మదుశంక తన కెరీర్‌లో లంక తరఫున 1 టెస్ట్, 28 వన్డేలు, 19 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. వన్డేల్లో 50 వికెట్లు, టీ20ల్లో 20 వికెట్లు పడగొట్టాడు.

# నికోలస్ పూరన్ ఎంపికకు అనుభవమే ప్రధాన కారణం

## లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్

పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నా.. నికోలస్ పూరన్‌ను ఆడించడానికి అతని అనుభవమే ప్రధాన కారణమని లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ తెలిపాడు. వరుస వైఫల్యాల నేపథ్యంలో తుది జట్టులో మార్పులు చేసినా నికోలస్ పూరన్‌ను పక్కన పెట్టలేమని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచిన లక్నో సూపర్ జెయింట్స్ బౌలింగ్ ఎంచుకుంది.పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని రిషభ్ పంత్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. గతం గురించి పట్టించుకోకుండా ప్రస్తుత మ్యాచ్‌పైనే ఫోకస్ పెట్టాలనుకుంటున్నాం. ముందుగా బౌలింగ్ చేసి రాజస్థాన్‌ను ఒత్తిడిలోకి నెట్టాలని అనుకుంటున్నాం.లక్నోలో పిచ్ కండిషన్స్ సవాల్‌గా ఉన్నాయి.

ఈ ఛాలెంజ్‌ను మేం ఇష్టపడుతున్నాం. మా సొంతగడ్డపై ఎలా ఆడాలో మేం ఒక మార్గాన్ని కనుగొంటాం. వరుస వైఫల్యాల నేపథ్యంలో తుది జట్టులో స్వల్ప మార్పులు చేశాం. జట్టు స్థిరత్వం దెబ్బతినకుండా ఈ మార్పులు చేశాం. మా బౌలింగ్ విభాగంలో రెండు మార్పులు జరిగాయి.. సిద్ధార్థ్ స్థానంలో దిగ్వేష్ రతి, ఆవేష్ స్థానంలో మయాంక్ యాదవ్ జట్టులోకి వచ్చారు. నికోలస్ పూరన్‌ను తుది జట్టు నుంచి తప్పించలేం.

# టాలీవుడ్‌లో క్రేజీ కాంబినేషన్...
# బాలకృష్ణ-కొరటాల శివ చిత్రం!

నందమూరి బాలకృష్ణ తన జోరును కొనసాగిస్తున్నారు. వరుస విజయాలతో ఫుల్ ఫామ్‌లో ఉన్న ఆయన, తన తదుపరి చిత్రానికి సంబంధించి ఓ క్రేజీ కాంబినేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న బాలకృష్ణ, ఆ తర్వాత సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ కొరటాల శివతో పనిచేయబోతున్నారు. ఈ వార్త ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

సినీ వర్గాల నుంచి అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం బాలకృష్ణ తదుపరి చిత్రం కొరటాల శివ దర్శకత్వంలో ఖరారైంది. నిజానికి ఈ ప్రాజెక్ట్ కోసం వివేక్ ఆత్రేయ, విజయ్ కనకమేడల వంటి యువ దర్శకుల పేర్లు పరిశీలనకు వచ్చినప్పటికీ, కొరటాల శివ వినిపించిన కథాంశానికి బాలయ్య పూర్తిస్థాయిలో కనెక్ట్ అయినట్లు తెలుస్తోంది. ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మించనుండగా, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. 'అఖండ'తో మొదలుపెట్టి 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' వంటి చిత్రాలతో హ్యాట్రిక్ విజయాలు అందుకున్న బాలయ్య, అరవై ఏళ్లు దాటినా కుర్ర హీరోలకు దీటుగా సినిమాలు చేస్తున్నారు. మరోవైపు కొరటాల శివ తనదైన ప్రత్యేక



శైలితో ఇండస్ట్రీలో నిలిచారు. 'మిర్చి', 'శ్రీమంతుడు', 'జనతా గ్యారేజ్' వంటి బ్లాక్‌బస్టర్లతో కమర్షియల్ హంగులతో పాటు బలమైన సందేశాన్ని ఇవ్వడంలో ఆయన దిట్ట. 'ఆచార్య'తో కాస్త తడబడ్డా, 'దేవర' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాన్ని నమోదు చేసి తన సత్తాను మరోసారి నిరూపించుకున్నారు. మాస్ పల్స్ తెలిసిన బాలకృష్ణ ఇమేజ్‌కి, హీరోను పవర్‌ఫుల్‌గా చూపిస్తూనే కథలో సందేశాన్ని మిళితం చేసే కొరటాల మార్క్ తోడైతే బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పవర్‌ఫుల్ కాంబినేషన్‌పై ట్రేడ్ వర్గాల్లో సైతం భారీ అంచనాలు నెలకొన్నాయి. పక్కా కమర్షియల్ ఫార్మాట్‌లో బాలకృష్ణను కొరటాల ఎలా ప్రెజెంట్ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# మెగాస్టార్‌కు పెళ్లి పత్రిక అందజేసిన సాయి శ్రీనివాస్



టాలీవుడ్ యువ కథానాయకుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే ఓ ఇంటివాడు కాబోతున్నారు. గత కొంతకాలంగా ఆయన పెళ్లిపై వస్తున్న వార్తలకు తెరదించుతూ, వివాహ వేడుకలకు అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో పెళ్లి శుభలేఖను మెగాస్టార్ చిరంజీవికి అందజేసి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఇవాళ సాయి శ్రీనివాస్ తన తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేశ్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి చిరంజీవి నివాసానికి వెళ్లారు. తమ కుటుంబ వేడుకకు తప్పకుండా హాజరు కావాలని మెగాస్టార్‌ను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిరంజీవి కాబోయే వరుడు సాయి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. ఈ ఆత్మీయ కలయికకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు, నెటిజన్లు `#SreenivasaKavyanam` అనే హ్యాష్‌ట్యాగ్‌తో కొత్త జంటకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ వివాహ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బెల్లంకొండ సురేశ్ భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పెళ్లికి టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరుకానున్నారని సమాచారం.

# పెద్ది మూవీలో శృతి స్పెషల్ డ్యాన్స్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'కి సంబంధించిన తాజా అప్‌డేట్ టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం ప్రముఖ హీరోయిన్ శృతి హాసన్‌ని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేర్లు వినిపించినా? చివరకు ఈ అవకాశాన్ని శృతి హాసన్ దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ స్పెషల్ సాంగ్ షూటింగ్ త్వరలోనే ప్రారంభమై, తక్కువ సమయంలో పూర్తయ్యేలా చిత్ర యూనిట్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమాకు హైలైట్‌గా నిలిచే ఈ పాటలో శృతి హాసన్ గ్లామర్, స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక శృతి హాసన్‌కు స్పెషల్ సాంగ్స్ కొత్తేమీ కాదు. గతంలోనే రామ్ చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో 'పింపుల్ డింపుల్' పాటలో సందడి చేసిన విషయం తెలిసిందే. అలాగే మహేశ్ బాబు నటించిన 'ఆగడు' సినిమాలో కూడా ఆమె ప్రత్యేక గీతంలో మెరిసి ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'పెద్ది'లో మరోసారి స్పెషల్ సాంగ్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పటికే ఈ సినిమా పై భారీ అంచనాలు ఉండగా? శృతి హాసన్ ఎంట్రీతో మరింత హైప్ పెరిగే అవకాశముంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 'పెద్ది' సినిమా నుంచి త్వరలోనే ఈ స్పెషల్ సాంగ్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఈ పాట ఎలా ఉండబోతుందో? శృతి హాసన్ ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఉప్పెన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె తెలుగులో చేస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఇది ఒకటిగా నిలుస్తోంది.

# దర్శక నిర్మాత త్రిపురనేని చిట్టిబాబు కన్నుమూత



ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు, నటుడు, రాజకీయ విశ్లేషకుడు త్రిపురనేని చిట్టిబాబు (71) కన్నుమూశారు. గుండెపోటుతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన, మంగళవారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు. కృష్ణా జిల్లా కాజా గ్రామానికి చెందిన చిట్టిబాబు అసలు పేరు వరప్రసాద్. ఆయన తండ్రి, ప్రముఖ నిర్మాత అయిన త్రిపురనేని మహారథి వారసత్వంగా సినీ రంగంలోకి ప్రవేశించారు. తొలినాళ్లలో ఆత్రేయ, అప్పలాచార్య వంటి దిగ్గజాల వద్ద రచనా విభాగంలో సహాయకుడిగా పనిచేశారు. ఆ తర్వాత 'సంతానం' సినిమాతో దర్శకుడిగా మారారు. చిట్టిబాబు తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో బహుముఖ ప్రజ్ఞ కనబరిచారు. 12 చిత్రాలకు దర్శకత్వం వహించగా, 49 సినిమాలకు కో-డైరెక్టర్‌గా వ్యవహరించారు. అంతేగాక సుమారు 30కి పైగా చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా, హాస్యనటుడిగా ప్రేక్షకులను మెప్పించారు. నిర్మాతగానూ పలు చిత్రాలను నిర్మించారు. దివంగత నటి సౌందర్యను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసింది చిట్టిబాబే కావడం విశేషం. ఆయన మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త గృహంలోకి బన్నీ?
## జూబ్లీహిల్స్‌లో ఖరీదైన ఇంటి నిర్మాణం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో తన క్రేజ్‌ను రోజు రోజుకు పెంచుకుంటూ, సంపాదనలోనూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. 'పుష్ప' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, సినిమాల ద్వారా మాత్రమే కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, భారీ రెమ్యునరేషన్లతో టాలీవుడ్‌లో అత్యధిక ఆదాయం పొందుతున్న నటులలో ఒకరిగా నిలిచారు. ఈ విజయాలకి తగ్గట్టుగానే ఆయన జీవనశైలిని కూడా విలాసవంతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఇప్పటికే సినీ రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా అడుగుపెట్టిన బన్నీ, 'అల్లు స్టూడియోస్' నిర్మాణంతో తన విజన్‌ను చూపించారు. ఇప్పుడు అదే స్థాయిలో తన వ్యక్తిగత జీవితంలో కూడా ఓ భారీ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన జూబ్లీహిల్స్‌లో ఆయన నిర్మిస్తున్న కొత్త మేన్షన్ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లగ్జరీ హౌస్ సుమారు 4 వేల చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మితమవుతోంది. అత్యాధునిక సదుపాయాలు, ప్రీమియం ఇంటీరియర్స్, ప్రత్యేక డిజైన్‌లతో ఈ ఇంటిని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా ఈ మేన్షన్ నిర్మాణానికి దాదాపు రూ.80 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇది పూర్తయితే జూబ్లీహిల్స్‌లోనే అత్యంత ఖరీదైన మరియు స్టైలిష్ ఇళ్లలో ఒకటిగా నిలవనుంది. ఈ మేన్షన్ మరో ప్రత్యేకత ఏమిటంటే, ఇది మెగాస్టార్ చిరంజీవి నివాసానికి సమీపంలోనే ఉండటం. సినీ కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ ఇంటి లొకేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రస్తుతం ఈ నిర్మాణం తుదిదశకు చేరుకోగా, ఈ ఏడాది చివర్లో అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేయనున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ నిర్మిస్తున్న ఈ కొత్త మేన్షన్ కేవలం ఒక ఇల్లు మాత్రమే కాదు.. ఆయన సాధించిన విజయాలకు ప్రతీకగా నిలిచే ఒక ల్యాండ్‌మార్క్‌గా మారబోతోందని అభిమానులు భావిస్తున్నారు.



# చిరుతో బాబీ సినిమా నెగెటివ్ రోల్‌లో డింపుల్

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో మ్యాజిక్ చేసిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి మళ్ళీ చేతులు కలిపారు. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులను ముగించుకుని షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఇక ఈ సినిమాలో చిరు సరసన ప్రియమణి హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి తాజాగా వినిపిస్తున్న ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు సమాచారం. సాధారణంగా డింపుల్ హయాతి అంటే గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్. కానీ బాబీ ఈ సినిమాలో ఆమెను సరికొత్తగా చూపించబోతున్నారట. ఇందులో ఆమె హీరోయిన్ కాదు అని, నెగిటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుందని తెలుస్తోంది. మెగాస్టార్ వంటి దిగ్గజ నటుడికి ఎదురు నిలిచే పాత్ర కావడంతో డింపుల్ రోల్ చాలా ఇంటెన్సివ్‌గా ఉండబోతోందట. ఈ డిఫరెంట్ కాస్టింగ్ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని ఫిలిం నగర్ వర్గాలు భావిస్తున్నాయి. కమెగాస్టార్ ఒక సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారని, బాబీ ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారని టాక్.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com